ప్రజాశక్తి

గురువారం 25 మే 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

నిస్వార్థ ప్రజాసేవే కమ్యూనిస్టుల ధ్యేయం

"మానికొండ సూర్యావతి' శ్రామిక భవనం శంకుస్థాపనలో ఎంఎల్ఏ వంశీ

ప్రజాశక్తి - ఉంగుటూరు (గన్నవరం) : నిరంతరం నిస్వార్థంగా పేదలకు సేవలు చేయడమే ధ్యేయంగా కమ్యూనిస్టులు పనిచేస్తారని గన్నవరం ఎంఎల్ఏ వల్లభనేని వంశీమోహన్ అన్నారు. సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘుతో కలిసి బుధవారం ఆయన మండల కేంద్రమైన ఉంగుటూరులో "కామ్రేడ్ మానికొండ సూర్యావతి" శ్రామిక భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టి.వి.లక్ష్మణస్వామి అధ్యక్షతన జరిగిన సభలో ఎంఎల్ఏ వంశీ మాట్లాడుతూ మానికొండ సూర్యావతి నిత్యం ప్రజా సమస్యలపై అనేక ఉద్యమాలు చేశారన్నారు. ఎంఎల్‌సిగా, ఉంగుటూరు మండల ప్రజా పరిషత్తు ప్రప్రథమ ఎంపిపిగా, నందమూరు గ్రామ సర్పంచ్‌గా తదితర బాధ్యతలు నిర్వర్తించి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అందించిన అనేక సేవలు చిరస్మరణీయమన్నారు. ఆమె పేరుతో సిపిఎం కార్యాలయం ఏర్పాటులో తాను పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఉంగుటూరులో మానికొండ సూర్యావతి శ్రామిక భవనం నిర్మాణానికి గ్రామ పంచాయతీ స్థలం కేటాయింపునకు సహకరించిన గ్రామ పెద్దలందరికీ అభినందనలు తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులు, రైతులు, రైతుకూలీలు, కార్మికులు ఇలా అన్ని వర్గాల ప్రజల ప్రయోజనం కోసం ఈ కార్యాలయం పనిచేస్తుందన్నారు. కార్యాలయ నిర్మాణానికి అందరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు మాట్లాడుతూ అన్ని వర్గాల సమస్యలపై చర్చించుకోవడానికి కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం శుభపరిణామమన్నారు. అమరుల ఆశయాలకు అనుగుణంగా సిపిఎం ప్రజా సమస్యలపై ఉద్యమించి వాటి పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. నేడు కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను అందరూ ఐక్యంగా

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వంశీ, పక్కన సిపిఎం జిల్లా కార్యదర్శి వై నరసింహారావు, జిల్లా నాయకులు ఆర్ రఘు టీవీ లక్ష్మణస్వామి

(మిగతా 6లో)

26న రాజధానిలో ఇళ్ల స్థలాల పంపిణీ

విజయవాడ నగర లబ్ధిదారులు 20,589 మంది

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా రాజధాని అమరావతి ప్రాంతంలో ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడకు చెందిన 20,589 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయనున్నారు. ఇప్పటికే ఈ ప్రక్రియకు సంబంధించి ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు నేతృత్వంలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాల మేరకు యుసిడి విభాగం వారు లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేశారు. నగరంలోని మూడు సర్కిళ్ల పరిధిలో ఏ సర్కిల్‌లో ఎంత మంది లబ్ధిదారులు ఉన్నారో వార్డుల వారీగా వివరాలను సిద్ధం చేశారు. లబ్ధిదారులకు ఆయా సచివాలయాల కార్యదర్శుల ద్వారా ఇప్పటికే సమాచారం పంపారు. శుక్రవారం అమరావతి ప్రాంతంలో జరిగే సిఎం సభలో ఇళ్ల స్థలాలు పంపిణీ జరుగుతుందని, లబ్ధిదారులంతా తప్పని

సరిగా రావాలని సచివాలయాల కార్యదర్శులు సమారాం ఇచ్చారు. అయితే లబ్ధిదారుల్లో కొంతమంది ఎక్కడో రాజధానిలో కాకుండా విజయవాడ నగర పరిధిలోగానీ, శివారులోగానీ ఇళ్ల స్థలాలు ఇస్తే ప్రయోజనకరంగా ఉంటుందని వ్యాఖ్యానిస్తున్నారు. రాజధాని ప్రాంతంలో ఇస్తే అంత దూరం వెళ్లి ఎలా ఉండగలమని కొందరు ప్రశ్నిస్తున్నారు.

విజయవాడకు 20,589 ఇళ్ల స్థలాలు మంజూరు

విజయవాడ నగరంలోని మూడు సర్కిళ్ల (మూడు నియోజకవర్గాలు) పరిధిలో 20,589 మందికి ఇళ్ల స్థలాలు మంజూరయ్యాయి. 64 డివిజన్లలోని 286 సచివాలయాల పరిధిలో లబ్ధిదారులు ఉన్నారు. సర్కిల్-1 పరిధిలో 6,687 మందికి, సర్కిల్-2లో 6,234 మందికి, సర్కిల్-3లో 6,935 మందికి మంజూరైనట్లు విఎంసి అధికారులు చెబుతున్నారు. వార్డుల వారీగా పరిశీలిస్తే...1వ వార్డులో 920, 2వ వార్డు 43, 3వ వార్డు 24, 4 వార్డు 30, 5 వార్డు 34, 6 వార్డు 181, 7వార్డు 21,

(మిగతా 6లో)

రేపు ట్రాఫిక్ మళ్లింపు

రాజధానిలో సిఎం పర్యటనతో పోలీసుల నిర్ణయం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం వెంకట పాలెంలో శుక్రవారం సిఎం జగన్ సభ దృష్ట్యా జాతీయ రహదారిపై ట్రాఫిక్ మళ్లిస్తున్నట్టు గుంటూరు రేంజి ఐజి పాలరాజ్ తెలిపారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి వీలుగా చేసిన మార్పులు చేస్తున్నట్టు తెలిపారు. శుక్రవారం ఉదయం 4 గంటల నుంచి ? సాయంత్రం 4:00 గంటల వరకు కింది ట్రాఫిక్ మళ్లింపులు భారీ వాహనాల నిలిపివేత వివరాలను ఆయన బుధవారం ఒకప్రకటనలో వెల్లడించారు. చెన్నై వైపు నుండి విజయవాడ మీదుగా విశాఖపట్నం వైపు మరియు ఇబ్రహీంపట్నం,నందిగామ, వైపుకు వెళ్ళు భారీ గూడ్స్ వాహనములు ఒంగోలు జిల్లా త్రోవగుంట వద్ద నుండి చీరాల,బాపట్ల,రేపల్లె-అవనిగడ్డ- పామర్రు, గుడివాడ హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖపట్నం మరియు ఇబ్రహీంపట్నం వైపుకు మళ్ళిస్తున్నట్టు తెలిపారు. చెన్నై నుండి హైదరాబాద్ వైపు వెళ్ళే వాహనాలు మేదరమెట్ల, అద్దంకి, పిడుగురాళ్ళు,నడికుడి, మిర్యాలగూడ, నల్గొండ, నార్కెట్ పల్లి మీదుగా హైదరాబాద్ వెళ్లాలని అన్నారు. చిలకలూరిపేట నుండి విశాఖపట్నం వైపు వెళ్ళే వాహనాలను పెదనందిపాడు ,కాకుమాను, పొన్నూరు , చందోలు, చెరుకుపల్లి , భట్టిప్రోలు, పెనుమూడి బ్రిడ్జ్ మీదుగా అవనిగడ్డ, పామర్రు ,గుడివాడ హనుమాన్ జంక్షన్ మీదుగా

(మిగతా 6లో)

పేదరికాన్ని దూరం చేసేది చదువొక్కటే

ఎన్‌టిఆర్, కృష్ణా కలెక్టర్లు డిల్లీరావు, రాజాబాబు

విద్యా దీవెన నిధులు జమ

విజయవాడలో చెక్‌ను అందజేస్తున్న కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ, కలెక్టరేట్ (కృష్ణా): పేదరికం నుంచి బయటపడి కుటుంబ తలరాతలు మార్చే శక్తి చదువుకు మాత్రమే ఉంటుందని ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కలెక్టర్లు ఎస్.డిల్లీరావు, పి.రాజాబాబు అన్నారు. చదువుకు పేదరికం అడ్డు కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న విద్యా దీవెన పథకం విద్యార్థులు ఉన్నత విద్యను అందుకునేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి బుధవారం తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరులో జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా ఫీస్ రీయంబర్సుమెంట్‌ను విద్యార్థుల తల్లుల ఖాతాలకు జమ చేసే కార్యక్రమాన్ని విజయవాడలోని కలెక్టరేట్ నుండి కలెక్టర్ డిల్లీరావు, మచిలీపట్నంలోని కలెక్టరేట్ నుండి కలెక్టర్ రాజాబాబు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి వీక్షించారు. అనంతరం విద్యార్థులకు ఫీజు రీయంబర్సుమెంట్



మచిలీపట్నంలో చెక్కును అందిస్తున్న కలెక్టర్ రాజాబాబు

(మిగతా 6లో)

2వేల నోట్ల కష్టాలు

ఒక్కసారిగా పెరిగిన పెద్దనోట్ల ప్రవాహం

స్వీకరించేందుకు నిరాకరిస్తున్న వ్యాపారులు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి : విజయవాడ నగరంలో రూ. 2వేల నోటు కష్టాలు మొదలయ్యాయి. నోట్లను మార్చుకునేందుకు ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. మరో వైపు స్వీకరించేందుకు వ్యాపారులు నిరాకరిస్తున్నారు. విజయవాడ రామలింగేశ్వర్‌నగర్‌కు చెందిన ఉమామహేశ్వరరావు రెండు రోజుల క్రితం బందరు రోడ్డులోని ఒక షోర్ రూమ్‌లో రెండు ప్యాంట్లు కొనుగోలు చేశారు. రూ.1267 బిల్లు చెల్లించేందుకు తన వద్ద ఉన్న రూ.2వేల నోటు ఇచ్చాడు. అయితే షోరూమ్ వాళ్ళు నిరాకరించారు. దీంతో ఏటిఎం కార్డుతో చెల్లింపులు చేశారు. ఇదే ప్రాంతానికి చెందిన వెంకటేశ్వర్లు కృష్ణవేణి స్కూల్ రోడ్డులోని ఒక కిరాణా షాపులో బుధవారం 5 కిలోల బియ్యం

(మిగతా 6లో)

సీనియర్ జర్నలిస్టు కామేశ్వరరావుకు కన్నీటి వీడ్కోలు

వార్త 6లో

నివాళులర్పించిన కలెక్టర్ డిల్లీరావు, సిపిఎం రాష్ట్ర నేత బాబూరావు

కామేశ్వరరావు భౌతికకాయంపై పూలమాల వేస్తున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు, డ్వామా పీజీ జె.సునీత తదితరులు

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-చందర్లపాడు : చందర్లపాడు మండలంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలను కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావులు ప్రారంబించారు. పట్టణంలో కేడీసీసీబీ నిధులు 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన 500 మెట్రిక్ టన్నుల మల్టీపర్పస్ సొసైటీ గోడౌన్ ను ప్రారంభించారు. అలాగే రూ.36.50 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న ది. చందర్లపాడు ప్రాథమిక విశాల సహకార పరపతి సంఘం యొక్క స్ట్రాంగ్ రూమ్, క్యాష్ కౌంటర్, ఆఫీస్ రూమ్, 50 మెట్రిక్ టన్నుల గోడౌన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలను దష్టిలో ఉంచుకొని వారు పండించిన పంటలను నిల్వ చేసుకోవడానికి అవసరమైన గోదాములను, భవన సముదాయాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ రాయల జానకి రామయ్య, గ్రామ సర్పంచ్ కస్తాల పున్నమ్మ, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వెలగపూడి వెంకటేశ్వరరావు, యార్లగడ్డ సత్యనారాయణ ప్రసాద్, మండల కన్వీనర్ కందుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ సొంగు సంధ్య భర్త వినోద్ బాబు ప్లంబర్ కొద్ది రోజుల క్రితం తిరుమలగిరిలో పనికి వెళ్లి విద్యుత్ ఘాతానికి గురై అకాలమరణం చెందారు. ఇద్దరు పిల్లలు, కుటుంబ పొషణ భారం ఆమెపై పడింది. ఆమె పరిస్థితిని తెలుసుకున్న ఏజెంట్ అసోసియేషన్ ఏజెంట్స్ అంత తోచిన విధంగా ఆర్థిక సహాయాన్ని అందించాలని పిలుపు ఇవ్వగా స్పందించిన వారంతా తోచిన విధంగా మానవత్వంతో తలాకొద్దిగా వేసుకుని మొత్తం 65000 రూపాయలు పోగుచేశారు. బుధవారం ఆమెకు ఇంటికి వెళ్లి జగ్గయ్యపేట ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గరిణే మురళీకష్ణ, వైస్ ప్రెసిడెంట్ సంజీవరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ తాటి నరేంద్ర, జాయింట్ సెక్రటరీ సైదులు, మండల ఇన్ చార్జి ముళ్లగిరి కొండయ్య, కోశాధికారి శీలం పుల్లారెడ్డి, డివిజనల్ వైస్ ప్రెసిడెంట్ పిన్నం వెంగళరావు, టీఎన్ ఆచార్యులు, నల్గొండ నరసింహారావులు అందచేశారు.

ఉద్యోగుల రిలే నిరాహార దీక్ష

ప్రజాశక్తి -తిరువూరు : ప్రతినెల ఒకటో తారీఖున జీతాలు అందించాలని, సిపిఎస్ రద్దుచేసి ఓపి ఎస్ పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఏపీజీఈఏ ఉద్యోగులు తిరు వూరు తహాశీల్దార్ కార్యాలయ ఆవర ణలో బుధవారం రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రావాల్సిన అన్ని బెనిఫి ట్లను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, బకాయిలను వెంటనే చెల్లించాలని, ఉద్యోగులు దాచుకున్న సొమ్ముకు భద్ర త కల్పించాలని తదితర డిమాండ్లతో నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో ఏపీజీఈఏ ఉద్యోగుల సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు వివి.సత్యనారాయణ బాబు, కార్యదర్శి ఎం. జయపాల్, తిరువూరు, విస్సన్నపేట మండలాల యూనిట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

శిలాఫలకం ధ్వంసంపై ఖండన

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ, మండలంలోని సత్యవరం నుంచి కమ్మవారిపాలెం వెళ్లే రహదారి పక్కన శిలాఫలకంను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. శిలాఫలకం ధ్వంసం చేయడాన్ని మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య బుధవారం ఖండించారు. సౌమ్య మాట్లాడుతూ కూల్చడం, పడగొట్టడం, ధ్వంసం చేయడం వైసిపి పార్టీ నమ్మిన సిద్ధాంతాలు, శిలాఫలకాలను ధ్వంసం చేయొచ్చేమో కానీ రోడ్లను నాశనం చేయ లేరని, దాని తాలూకా అభివద్ధిని రికార్డులో చెరిపివేయలేరుగా అన్నారు.

అండర్ బ్రిడ్జి నిర్మించాలని సంతకాల సేకరణ

ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్ : వాంబే కాలనీ నుండి దేవినగర్ వైపు వెళ్లే రైల్వే ట్రాక్ పై అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ బుధవారం వాంబే కాలనీ రైల్వే ట్రాక్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు,కె. కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గారావు పాల్గొని మాట్లాడుతూ గత 20 ఏళ్ల నుండి వాంబే కాలనీ రైల్వే ట్రాక్ వద్ద అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మిస్తామని గత పాలకులు నేడు అధికారంలో ఉన్న వైసిపి, బిజెపి ప్రభుత్వాలు వాగ్దానాలు తప్ప బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు చేపట్టడంలో పూర్తిగా విఫలం అయ్యారని తెలిపారు. ఈ ప్రాంతంలో రోజు ప్రయాణించేవారు సింగ్ నగర్ ఫ్లైఓవర్ పై వెళ్లాలంటే అధిక ఖర్చులతో పాటు ఎక్కువ సమయం కావటంతో పనులు కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇటువంటి పరిస్థితులలో సమస్యను పరిష్కరించకపోగా రోజువారి కూలి పనులు చేసుకునే పేదవారిపై రైల్వే పోలీసులు నడిచి వెళ్లే వారికి 500, రూపాయలు సైకిళ్లపై వెళ్లే వారికి1000, రూపాయలు లేదంటే 3. లేదా 6 ఆరు నెలలు జైలు శిక్షలు విధిస్తామని బెదిరించటం ఫైన్ వేయటం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా సమస్య పరిష్కారానికి పూనుకోవాలని లేనిపక్షంలో ప్రజల పక్షాన సి.పి.ఎం నిలబడి దశల వారి ఆందోళన చేపడుతామని ఫైన్ లు ఆపాలని లేని పక్షంలో ప్రత్యక్షంగా అడ్డుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం నగర కమిటీ సభ్యులు ఎస్.కె. పీరు సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

సంతకాలు సేకరిస్తున్న నాయకులు

బోరు పంపు పనులు ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణ అభివద్ధిలో భాగంగా 8వ వార్డ్ తొర్రగుంటపాలెం నందు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల సత్వర పరిష్కారానికి కషి చేస్తున్నట్లు 8వ వార్డ్ కౌన్సిలర్, నియోజకవర్గ పార్టీ యువజన నాయకులు సామినేని వెంకట కష్ణ ప్రసాద్ బాబు పేర్కొన్నారు. బుధవారం తొర్రగుంటపాలెం 10 లైన్ నందు స్థానికుల కోరిక మేరకు నూతనంగా ఏర్పాటు చేస్తున్న బోర్ పంపు పనులను నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు సామినేని వెంకట కష్ణ ప్రసాద్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొర్రగుంటపాలెం నందు పలు వీధుల్లో ఆయన పర్యటించారు. తమ ప్రాంతంలో వోల్టేజ్ సమస్యతో బాధపడుతున్నామని ప్రసాద్ బాబు దృష్టికి తీసుకురావడంతో వెంటనే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. అలాగే మరొక వీధి నందు డ్రైనేజీ, పబ్లిక్ ట్యాప్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరగా సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలో ఏర్పాటు చేస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు స్టీల్ ప్లాంట్ సుబ్బారావు, కాసర్ల బాలస్వామి, చిరంజీవి, పణితి విజయ్ కుమార్, మెట్టు ఏడుకొండలు పాల్గొన్నారు.

కూలీలకు శీతలపానీయాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

టిడిపి మినీ మహానాడు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు టిడిపి ని స్థాపించిన 9 నెలల్లోనే అధికారం చేపట్టి చరిత్ర సష్టించారని తెలిపారు. సంక్షేమం, అభివద్ధి టిడిపి ద్వారానే సాధ్యం అని అన్నారు. అంతకు ముందు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, సీనియర్ నాయకులు విజయబాబు, మాజీ సర్పంచ్ జానాలపాటి వేణుగోపాల్ రెడ్డి, బొమ్మిన కోటేశ్వరరావు,రాజు రాంబాబు, చాట్ల చందా, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శీతలపానీయాలు పంపిణీ: ఎన్టీఆర్ శతజయంతి దినోత్సవాల సందర్భంగా రెడ్డిగూడెంలో ఉపాధి హామీ పథక కూలీలకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శీతల పానీయాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు నాగేశ్వరరెడ్డి కూలీలతో మాట్లాడారు. ఈనెల 28వ తేదీన స్వర్గీయ నందమూరి తారకరామారావు 100వ పుట్టినరోజు వేడుకలు జరుగుతున్నాయని, ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శీతల పానీయాలు పంపిణీ చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎన్టీఆర్ జిల్లా యువ నాయకుడు బొమ్మిన కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పట్టాల పంపిణీని జయప్రదం చేయండి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-విజయవాడ : పేదలకు అమరావతిలో ఈనెల 26న జరగనున్న పేదలకు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పిలుపునిచ్చారు. 25 వ డివిజన్ అరండల్ పేటలోని 96 వార్డు సచివాలయంతో పాటు మారుతీనగర్లోని 29 వ వార్డు సచివాలయాలను బుధవారం ఆయన సందర్శించారు. పట్టాల పంపిణీకి సంబంధించిన ఏర్పాట్లపై 25, 26 డివిజన్ల పరిధిలోని సచివాల యాల సిబ్బందితో ఎమ్మెల్యే మాట్లాడారు. ఆర్ 5 జోన్ లో నియోజకవర్గం నుంచి ఇళ్లు మంజూరైన 7,211 మందికి పట్టాల పంపిణీ రోజున ఉచిత బస్సులు ఏర్పాటు చేసినట్లు మల్లాది విష్ణు తెలిపారు. సమావేశంలో జోనల్ కమిషనర్ సజనా, సీడీఓ జగదీశ్వరి, వైసీపీ కార్పొరేటర్ బంకా శకుంతల భాస్కర్, నాయకులు అంగిరేకుల నాగేశ్వరరావు, కోలా నాగాంజనేయులు పాల్గొన్నారు.

రేపు ఇఎస్ఐ ఆస్పత్రి వద్ద సిఐటియు నిరసన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఇఎస్ఐ పథకాన్ని బలోపేతం చేయాలని, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీన గుణదల ఇ.ఎస్.ఐ. కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు జిల్లా కమిటీ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. కార్మికులకు ఇఎస్ఐ ఆసుపత్రి, మందులు, పెన్షన్‌లు, సిక్ వేతనాలు, నిరుద్యోగ భృతి తదితర సౌకర్యాలు కల్పించే ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ (ఇ.ఎస్.ఐ) పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నీరుగారుస్తున్నాయని తెలిపారు. దేశమంతటా ఇఎస్ఐ పథకాన్ని 2022 కల్లా విస్తరించాలని నిర్ణయం తీసుకున్నప్పటికీ అది ఎక్కడా కనపడి పరిస్థితి నెలకొందన్నారు. ఇఎస్ఐ ఆసుపత్రులు డాక్టర్లు, పరికరాలు, సిబ్బంది, మందుల లేమితో కునారిల్లుతున్నాయని అన్నారు.

ముగిసిన జెవివి వేసవి శిక్షణ శిబిరం

సర్టిఫికెట్లు అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి -తిరువూరు : విద్యార్థులకు సెలవుల్లో విజ్ఞానంతో పాటు వినోదాన్ని అందించడానికి జన విజ్ఞానవిజ్ఞానవేదిక(జెవివి) ఉచిత వేస వి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తుందని జె వివి జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్.వి.ర వీంద్ర అన్నారు. తిరువూరు సుందర య్య విజ్ఞాన కేంద్రంలో గత 18 రోజులు గా జెవివి ఆధ్యర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం బుధవారం ముగిసింది. ఈసందర్భంగా రవీంద్ర మాట్లా డుతూ విద్యార్థులు చదువుతో పాటు సాధారణ జీవన నైపుణ్యాలను కూడా పెంచుకోవాలని సూచించారు. వేసవి లో సెల్ ఫోన్లకు దూరంగా ఉంటూ వివి ధ ఆటలు ఆడుకుంటూ వేసవి శిబిరా లను సద్వినియోగం చేసుకోవాలన్నా రు. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో జెవివి రాష్ట్ర చెకుముకి కన్వీనర్ ఎం.హరిక ష్ణ, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. గంగాధర్, ప్రతినిధులు ఎం.రాం ప్రదీప్, కె.పాపారావు, డి.సుదర్శన్, ఎం.నాగేం ద్ర ప్రసాద్, కె.హరీష్, సిహెచ్.అప్పారా వు, ప్రజాసంఘాల నాయకులు ఎం. ప్రభాకరరావు, బి.వెంకటేశ్వరరావు, ఆకుల రవి తదితరులు పాల్గొన్నారు.

17వ రోజు వేసవి విజ్ఞాన శిబిరం

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల,శాఖా గ్రంధాలయం లో వేసవి విజ్ఞాన శిబిరం 17 రోజులుగా కొనసాగుతోంది. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ తెలుగు, స్కౌటు ఉపాధ్యాయుడైన దారం ప్రసాద్ పిల్లలకు స్కౌట్ లో భాగంగా రకరకాల చప్పట్లు వివిధ పద్ధతులను నేర్పారు. అలానే తాళ్ళతో ముడులు వేయడం వివిధ పద్ధతులను విద్యార్థులకు నేర్పించారు.అనంతరం స్పూన్ అండ్ లెమన్ ఆట ఆడించారు,గెలుపొందిన పిల్లలకు బహుమతులు అందించారు.డాన్స్ మాస్టర్ బిట్ర రాహుల్ కుమార్ విద్యార్థులకు డాన్స్ నేర్పించారు.విద్యార్థులు కూడా చాలా ఉల్లాసంగా,ఉత్సాహంగా డాన్స్ లు చేశారు. డెఫ్ అండ్ డంబ్ స్కూల్ ఉపాధ్యాయుడు ఎం.కనకారావు విద్యార్థులకు క్రాఫ్ట్ వర్క్ నేర్పించి విద్యార్థులచే చేయించారు. జడ్పీహెచ్ఎస్ స్కూల్ తెలుగు మాస్టర్ యెస్.కె ఇస్మాయిల్ బుధవారం రోజు అన్నదమ్ముల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు సోదరభావం గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయాధికారి ఎ. రామచంద్రుడు,రిటైర్డ్ లైబ్రేరియన్ రంగిశెట్టి వెంకటేశ్వర్లు,వాలేంటర్ వివేక్ పర్యవేక్షించారు.

కంచికచర్లలో...

తెలుగు భాష సేవ సాహిత్య సేవ నిరంతర ప్రక్రియ

- రాష్ట్ర అధికార భాషా సంఘం గౌరవాధ్యక్షులు పి.విజయబాబు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : తెలుగు భాష సేవ సాహిత్య సేవ నిరంతర ప్రక్రియ మన వంతు కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ అధికార భాష సంఘం గౌరవ అధ్యక్షులు పి విజయబాబు అన్నారు. బుధవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో నిర్వహించిన తెలుగు సాహితీ ప్రముఖుల చర్చా గోష్టి లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాల వారీగా, ప్రాంతాల వారీగా సాహితీ వేత్తలతో చర్చాగోష్టిలు నిర్వహించి వారిని సముచిత రీతిలో సత్కరించాల్సిన అవసరం ఉందని, ఇందుకు ఆంధ్ర ప్రదేశ్ అధికార భాషా సంఘం కృషి చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న తెలుగు సాహితీ ప్రముఖుల సూచనలు, సలహాలు స్వీకరించారు. రాబోయే తరానికి సాహిత్యాన్ని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. అధికార భాషా సంఘం ఆధ్వర్యంలో త్వరలో మచిలీపట్నంలో ఒక సాహితీ కార్యక్రమం నిర్వహించి సాహితీ ప్రముఖులను సత్కరించు కుంటే భావితరాలకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పలువురు సాహితీవేత్తలను ఆయన సత్కరించారు. డిటిడబ్ల్యుఓ ఫణిధూర్జటి స్వాగతం పలుకగా, ఈ సమావేశంలో డిఆర్వో ఎం వెంకటేశ్వర్లు, డిఈఓ తహెరా సుల్తానా, కలెక్టరేట్ సూపర్నెంట్ హరినాథ్, సాహితీ వేత్తలు కారుమూరి రాజేంద్రప్రసాద్, మురళీకష్ణ, ముదిగొండ శాస్త్రి, మేరీ కపాబాయి, మహమ్మద్ సిలార్, గుడిపూడి రాధికారాణి, ఓలేటి సరస్వతి, పార్థసారథి పలువురు రచయితలు, సాహితీ ప్రియులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి ఘంటసాల : ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించటం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని, పర్యావరణాన్ని పరిరక్షించుకోవటం మనందరి బాధ్యత అని కొడాలి సర్పంచ్ చలపాటి రాణి, పంచాయతీ కార్యదర్శి సి.హెచ్.వి.ఎస్. నాగమణి తెలిపారు. కొడాలి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై ప్రధాన రహదారుల వెంబడి బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు దుకాణాలు, షాపుల యజమానులకు ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ మనుగడ పర్యావరణంపై ఆధారపడి ఉందని, ప్రతీ ఒక్కరూ పర్యావరణ హితం కోసం ప్లాస్టిక్ వాడరాదని చెప్పారు. చేతి సంచుల వినియోగిం చాలని, మొక్కలు నాటి పర్యావరణను పరిరక్షించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

మచిలీపట్నంలో భూ రీసర్వే ప్రారంభం

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : స్థానిక రాజుపేట లోని నేషనల్ కాలేజీ గ్రౌండ్లో రీ సర్వే కార్యక్రమాన్ని వైసిపి యువజన నాయకులు పేర్ని కష్ణమూర్తి, మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటి మేయర్లు తంటిపూడి కవిత, లంకా సూరి బాబులు ప్రారంభించారు. నగరపాలక సంస్థ పరిధిలోని 26.67 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణములో పట్టణ ప్రణాళిక విభాగము రీ సర్వే నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా నగర కమిషనర్ జి చంద్రయ్య మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రమంతా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వైయస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష (రీ సర్వే) కార్యక్రమాలలో భాగంగా మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో రీ సర్వే నిర్వహిస్తున్నామని అన్నారు. నగరంలో గ్రౌండ్ కంట్రోల్ పాయింట్స్ (జీసిపి) మార్కు చేసి రోవర్, డ్రోన్ ఫ్లైలతో సర్వే చేయనున్నామని తెలిపారు. దీనికి నగర పురప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వైసిపి నాయకులు, నగరపాలక సంస్థ కమీషనరు, పట్టణ ప్రణాళిక విభాగపు సిబ్బంది, ప్లానింగ్, రెగ్యులేషన్ సెక్రటరీలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

దౌర్జన్యం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని నిరసన దీక్ష

ప్రజాశక్తి-చల్లపల్లి : తమపై దౌర్జన్యం చేసిన వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ నగర పరిధిలోని చల్లపల్లి-విజయవాడ రోడ్డులో ఆర్అండ్‌బి బంగ్లా పక్కన నివాసం ఉంటున్న ఆళ్ల నాగ మురళితో పాటు మరికొంతమంది నిరసన దీక్షను మంగళవారం చేపట్టారు. గుర్తుతెలియని కొంతమంది వ్యక్తులు దౌర్జన్యం చేసి ధ్వంసం చేసిన ప్రదేశం లోనే బాధితులు బైఠాయించి నిరసన దీక్షను చేపట్టగా ఆప్రాంత ప్రజలు వారికి మద్దతుగా నిలుస్తున్నారు. బాధితులు వివరించిన ప్రకారం గత 40 సంవత్సరాలలుగా ఇక్కడే నివాసం తింటున్నామన్నారు. ఇంటి పన్ను చెల్లిస్తున్నాం, విద్యుత్ సౌకర్యం కలిగి ఉన్నాం, అన్ని హక్కులు హక్కులు పొంది ఉన్నప్పటికీ ఆ భూమి మాదేనంటూ కొంతమంది దౌర్జన్యం చేశారన్నారు. తక్షణమే అధికారులు స్పందించి తగు న్యాయం చేయాలని మాపై దౌర్జన్యం చేసిన వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. చల్లపల్లి ఆర్ అండ్ బి బంగ్లా ప్రదేశం ఆక్రమణ ఆరోపణల నేపథ్యంలో ఆర్ అండ్ బి డిఇ జి.వరలక్ష్మి ,జెఇ ఎం.రమేష్ బంగ్లా ప్రదేశం పరిశీలించారు.ఫెన్సింగ్, రోడ్డు, పైప్ లైన్ ధ్వంసం అయినట్లు తెలిపారు

ఆర్థిక చేయూత

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మండలం బొర్ర పోతుపాలెం గ్రామానికి చెందిన తుమ్మ కనకారావు కు ఇటీవల ప్రభుత్వం నివాస స్థలాన్ని ఇచ్చి ఇంటి నిర్మాణం కొరకు 1,80,000 వేల రూపాయలు మంజూరు చేసిందని, నిరుపేద కుటుంబమని కొంతమేరకు నిర్మాణం జరిగి ఆర్థిక స్తోమత లేక నిలిపివేయడంతో బొర్రపోతు పాలెం జన సైనికుల సహకారంతో 20,000వేల రూపాయలు వంతు ఆర్థిక సహకారం అందించామని జనసేన పార్టీ నాయకులు రామకష్ణ తెలిపారు. జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు, యూత్ అధ్యక్షులు కూనపురెడ్డి ప్రసాద్, బొర్రపోతుపాలెం జనసేన నాయకులు పాల్గొన్నారు.

జాతర మహోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వడ్లమన్నాడు గ్రామంలో బుధవారం గంగానమ్మ తల్లి జాతర మహోత్సవములు ప్రారంభించారు. ఉదయం అమ్మవార్లను జల స్నానం చేయించి దేవాలయంలో ప్రవేశింప చేశారు. అనంతరం మహాలక్ష్మమ్మ అమ్మవారికి చలిమిడి పానకం వడపప్పుతో స్త్రీలు నైవేద్యం సమర్పించారు. గంగానమ్మ దేవాలయం వద్ద అమ్మవారికి చలి నైవేద్యం సమర్పించి అనంతరం ఘటంకొండ పోతురాజు గేడ సలవ బాన లతో మేళ తాళములతో డప్పు వాయిద్యములతో గ్రామం అంతా ఊరేగింపు జరిగినది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పెన్నేరు ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

వ్యభిచార ముఠా దందా

ప్రజాశక్తి-గన్నవరం: వ్యభిచార నిర్వాహకుల ముఠారూటు మార్చింది. ఇళ్లలో కాకుండా స్టార్ హెూటళ్లలో, ఏసీ రూమ్ లో ఉన్న హెూటళ్లలో మకాం వేసి రహస్యంగా వ్యభిచారం కేంద్రం నడుపుతున్నారు. హెూటళ్లలో వ్యాపారం తగ్గడంతో సొమ్ము కోసం ఈ విధంగా వ్యభిచార ముఠాలను హెూటళ్ల నిర్వాహకులు ప్రోత్సహిస్తున్నట్లుగా విమర్శలు ఉన్నాయి. విజయవాడ నగరం వరకే పరిమితమైన ఇలాంటి వ్యవహారం క్రమంగా గ్రామాలకు విస్తరిస్తుంది. ఈ నేపథ్యంలోనే గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్లో ప్రసూల్ టీ స్టాల్ పక్కనే ఉన్న ఉన్న కేఎన్ఆర్ ఫుడ్స్ హెూటల్లో రహస్యంగా నిర్వహిస్తున్న వ్యభిచారం పై గన్నవరం పోలీసులు దాడి చేసి గుట్టు రట్టు చేశారు. సీఐ పీ కనకారావు నేతత్వంలో ఎస్సై శ్రీనివాస్, సిబ్బంది కలిసి హెూటల్ పై మెరుపు దాడి చేశారు. నలుగురు మహిళలను, ముగ్గురు యువకులను, ఇద్దరు నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. హెూటల్ పైన ఉన్న ఏసీ రూముల్లో రహస్యంగా వ్యభిచారం కొనసాగిస్తున్నట్లుగా తమకు సమాచారం అందినట్లు సిఐ కనకారావు తెలిపారు. వారిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. హెూటళ్లలోని రూములలో రహస్యంగా వ్యభిచారం, పేకాటలు వంటి కార్యక్రమాలు నిర్వహించిన కఠిన చర్యలు ఉంటాయని ఆయన వివరించారు. గన్నవరం మండలం కేసరపల్లి శివారు విఎన్పురం ఏరియాలోని ఓ అపార్ట్మెంట్లో ఉంటున్న కోలా కవిత అనే యువతి విజయవాడ నుంచి యువతలను ఇక్కడకు తీసుకువచ్చి వ్యభిచారం చేయిస్తున్నట్లుగా చెప్తున్నారు. హెూటల్లో కింద బిర్యాని పాయింట్ నిర్వహిస్తూ పైన ఏసీ రూముల్లో ఒక పథకం ప్రకారం కెఎన్ఆర్ హెూటల్ నిర్వాహకులు వ్యభిచార కార్యక్రమాలు కొనసాగించడంపై పోలీసులు సీరియస్‌గా పరిగణించారు. గన్నవరం ప్రాంతంలో ఉన్న హెూటళ్ళు, ఏసీ రూములు గల హెూటల్లు, అపార్ట్మెంట్ ఏరియాలో ప్రత్యేక నిఘా బందాలతో తనిఖీలు చేయిస్తున్నట్లుగా తెలుస్తోంది.

వాలంటీర్లను సత్కరిస్తున్న ఎంఎల్ఎ వంశీమోహన్

వాలంటీర్ల సేవలు ప్రశంసనీయం : వంశీ

ప్రజాశక్తి-గన్నవరం(ఉంగుటూరు) : ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా ప్రజలకు అందించడంలో వాలంటీర్ల పాత్ర చాలా కీలకమైనదని , వాలంటీర్లు తమకు కేటాయించిన విధులు సమర్థవంతంగా నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని గన్నవరం ఎంఎల్ఎ వల్లభనేని వంశీమోహన్ అన్నారు. వాలంటీర్లు ప్రశంసా కార్యక్రమం బుధవారం ఉంగుటూరు సచివాలయంలో జరిగింది. మండలంలో సేవామిత్ర, సేవా రత్న పురస్కారాలకు ఎంపికై వాలంటీర్లకు వంశీ మోహన్ ప్రశంసా పత్రాలు, మోడల్‌లు అందించారు. అనంతరం వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వి.సరోజినీ , మండల పరిషత్ అధ్యక్షులు కె.చంద్రశేఖర్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కె.వర ప్రసాద్, ఎండిఒ శేషగిరిరావు పాల్గొనారు. **గన్నవరం మండలంలో వాలంటీర్లకు సన్మానం :** వాలంటీర్ల సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం అవార్డులతో సత్కరిస్తుందని ఎంపీపీ అనగాని రవి అన్నారు. బుధవారం పంచాయతీ పరిధిలో ఉత్తమ వాలంటీర్లకు సేవా రత్న అవార్డులను బుధవారం పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ బడుగు బాలమ్మ అధ్యక్షతన జరిగిన సభలో రవి మాట్లాడుతూ గాంధీజి కలలు కన్న గ్రామ స్వరాజ్యం అవినీతికి తావులేని , కులమత వర్గ , లింగ భేదం లేకుండా అర్హత వున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందడం లేదనే సమస్య ఉండకూడదనీ సీఎం జగన్ ఆలోచన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గొంది పరంధామయ్య, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండి గౌసాని, పంచాయతీ కార్యదర్శి సత్యం బాబు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** మోపిదేవి జిల్లా పరిషత్ హై స్కూల్ లో మోపిదేవి మండలం పరిధిలోని గ్రామ, వార్డు వాలంటీర్ల సేవలకు సత్కార వేడుకలు సేవామిత్రా, సేవా రత్న,సేవా వజ్ర పురస్కారాల ప్రధానోత్సవంలో శాసనసభ్యులు సింహాద్రి పాల్గొన్నారు. అనంతరం శాసనసభ్యులు సింహాద్రి మాట్లాడుతూ దాదాపు 25 సంక్షేమ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేసే విషయంలో కులం, మతం, ప్రాంతం, రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అర్హతే ప్రామాణికంగా పేదవాడికి మంచి చేయాలని వాలంటీర్ల వ్యవస్థ తీసుకొచ్చారన్నారు. అనంతరం మోపిదేవి మండల స్థాయి సేవ రత్న కు ఎంపికైన ఐదుగురికి శాలువాతో సత్కరించి అభినందించారు. మరియు మండలంలోని 252 మంది వాలంటీర్స్ కు శాలువాతో సత్కరించి,సేవ మిత్ర మెడల్ మరియు సర్టిఫికెట్ ని అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కష్ణ,ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు, ప్రజాప్రతినిధులు వైసిపి నాయకులు, గ్రామ వార్డు వాలంటీర్స్ పాల్గొన్నారు.

మోపిదేవిలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ సింహాద్రి

జగనన్న కాలనీలో విద్యుత్ సౌకర్యం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని మల్లాయి చిట్టూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ లే అవుట్లో 17 మంది లబ్ధిదారులకు నివేశనాస్థలాలను ప్రభుత్వం కేటాయించింది. ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో 14 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను అమర్చారు. బుధవారం గ్రామసర్పంచ్ ఆవుల రేవతి జంక్షన్ బాక్సు స్విచ్ ఆన్ చేసి విద్యుత్ సౌకర్యాన్ని ప్రారంభించారు. లే అవుట్ కు విద్యుత్ సౌకర్యం కల్పించటంతో గహనిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతాయని ఈ సందర్భంగా సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామప్రముఖులు ఆవుల ధర్మ వెంకట నరసయ్య, జేఎల్ఎం రవితేజ, విద్యుత్ శాఖ సిబ్బంది, దాసరి నాగమల్లేశ్వరరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

థైరాయిడ్ సమస్యలపై అవగాహన అవసరం

నేడు ప్రపంచ థైరాయిడ్ దినోత్సవం

ప్రజాశక్తి-హెల్త్‌యూనివర్సిటీ

థైరాయిడ్ సమస్యలు అనేవి చాలా సాధారణమైన సమస్యలు అని, ఇవి భారతదేశంలో సుమారు 4 కోట్ల మంది ని ప్రభావితం చేస్తున్నాయని అస్టర్ రమేష్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రాకేష్ బొబ్బా అన్నారు. ప్రపంచ థైరాయిడ్ దినోత్సవం సందర్భంగా ప్రజాశక్తితో మాట్లాడారు. ప్రతి సంవత్సరం మే 25న ప్రపంచ థైరాయిడ్ దినోత్సవంగా జరుపుకుంటున్నా మని తెలిపారు. సాధారణ ప్రజలలో థైరాయిడ్ యొక్క ప్రాముఖ్యత గురించి, థైరాయిడ్ వల్ల వచ్చే సమస్యల గురించి అవగాహన కల్పించడం. ప్రధాన ఉద్దేశమన్నారు.

డాక్టర్ రాకేష్ బొబ్బా

థైరాయిడ్ అనేది మెడ ముందు భాగంలో సీతాకోకచిలుక ఆకారంలో ఉండే గ్రంథి అన్నారు.. ఇది శరీరంలోని ప్రతి కణాన్ని, కణజాలాన్ని మరియు అవయవాలను ప్రభావితం చేసే హార్మోన్లను ఉత్పత్తి చేస్తుం దన్నారు. కాబట్టి థైరాయిడ్ స్థాయిలను సాధారణ స్థాయిలలో ఉంచుకోవటం చాలా ముఖ్యం అన్నారు. థైరాయిడ్ హార్మోన్లు శారీరక పెరుగుదల, నాడీ కణాల అభివద్ధి, పునరుత్పత్తి మరియు జీవక్రియ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయి అని అన్నారు., అందువల్ల థైరాయిడ్ హార్మోన్ సమస్యలు వ్యక్తి శ్రేయస్సును , జీవన నాణ్యతను గణనీయంగా ప్రభావితం చేస్తాయని తెలిపారు. థైరాయిడ్ సమస్యలున్న వారిలో 50శాతం మందికి వారిలో థైరాయిడ్ సమస్యలు ఉన్నట్లు వారికి కూడా తెలియదు అన్నారు.. ముఖ్యంగా చూసుకుంటే మహిళలకు పురుషులతో పోలిస్తే ఐదు నుంచి ఎనిమిది రెట్లు థైరాయిడ్ సమస్యలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలియచేశారు. మహిళల్లో ప్రతి ఎనిమిది మందిలో ఒకరికి వారి జీవితకాలంలో ఏదో ఒక థైరాయిడ్ సమస్య నిర్ధారించబడుతుందని అన్నారు. మహిళల్లో థైరాయిడ్ హార్మోన్ వారి రుతు చక్రాన్ని నియంత్రణలో ఉంచుతుందని, ఈ థైరాయిడ్ హార్మోన్ల చిన్న మార్పుల వల్ల మహిళల్లో నెలసరి క్రమం తప్పడం, ఆగిపోవడం వంటివి జరుగుతాయని తెలిపారు.

గర్భం దాల్చడంలో సమస్యలు

థైరాయిడ్ వ్యాధి రుతుచక్రాన్ని ప్రభావితం చేసినప్పుడు అది అండోత్పత్తిని కూడా ప్రభావితం చేస్తుంది. ఇది స్త్రీలకు గర్భం దాల్చడం కష్టతరం చేస్తుంది. గర్భధారణ సమయంలో థైరాయిడ్ సమస్యలు తల్లి మరియు బిడ్డకు ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయి. చికిత్స చేయని హైపోథైరాయిడిజం గర్భస్రావం ప్రమాదాన్ని పెంచుతుంది. తల్లిలో రక్తహీనత, కండరాల నొప్పి, బలహీనత, గుండె వైఫల్యం,మరియు ప్రసవానంతర రక్తస్రావం వంటి లక్షణాలు తరచుగా ఉంటాయి. అయోడిన్ లోపం వల్ల శారీరక మరియు మానసిక వైకల్యం, క్రెటినిజం, గాయిటర్, హైపోథైరాయిడిజం మరియు సంతానలేమి వంటి చెడు ఫలితాలు ఉంటాయి. గర్భం దాల్చిన మొదటి 18 నుండి 20 వారాల వరకు థైరాయిడ్ హార్మోన్ ఉత్పత్తికి బిడ్డ పూర్తిగా తల్లిపైనే ఆధారపడి ఉంటుంది .ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల ప్రకారం గర్భందాల్చిన ప్రతి ఒక్కరూ రోజుకు 250 మిల్లీ మైక్రో గ్రాముల చొప్పున అయోడిన్‌ను తీసుకోవాల్సి ఉంటుంది. జున్ను, ఆవు పాలు, గుడ్లు, పెరుగు, ఉప్పు నీటి చేప, సముద్రపు పాచి, సోయా

పాలల్లో అయోడిన్ ఉంటుంది. హైపోథైరాయిడిజం ఉన్న మహిళలు గర్భం దాల్చినట్లు అయితే తక్షణమే లెవోథైరాక్సిన్ మోతాదును పెంచాలి ఎందుకంటే గర్భధారణ సమయంలో థైరాయిడ్ హార్మోన్ అవసరాలు పెరుగుతాయి. శిశువు మెదడు అభివద్ధికి థైరాయిడ్ హార్మోన్ కీలకం. పుట్టుకతో వచ్చే హైపోథైరాయిడిజంతో జన్మించిన పిల్లలు తీవ్రమైన మందబుద్ధి, నరాల, మెదడు అభివద్ధి వంటి అసాధారణతలను కలిగి ఉంటారు. ప్రారంభ దశలో ఈ పరిస్థితిని గుర్తించి సరిగ్గా చికిత్స చేసినట్లయితే ఇటువంటి చెడు ప్రభావాలను మనం నివారించవచ్చు.కాబట్టి అప్పుడే పుట్టిన శిశువులలో థైరాయిడ్ పరీక్ష చేయటం మంచిది. దీనివల్ల మనం వారిలో రాబోయే వారిలో రాబోయే చెడు ప్రభావాలను లివోథైరాక్సిన్‌అనే హార్మోన్ మాత్ర సహాయంతో చికిత్స అందించవచ్చు. పిల్లల్లో ఎవరికయితే సోమరితనంగా ఉండటం, మానసిక అభివృద్ధి తక్కువగా ఉండటం, శారీరక ఎదుగుదల లేకపోవడం వంటివి గమనించినట్లయితే వారిలో థైరాయిడ్ పరీక్ష చేయించడం తప్పనిసరి. పెద్దల్లో ముఖ్యంగా స్త్రీలలో ఎవరికైతే వారి కుటుంబ చరిత్రలో థైరాయిడ్ సమస్యలు ఉన్నాయో వారు తప్పనిసరిగా క్రమం తప్పకుండా సంవత్సరానికి ఒకసారి థైరాయిడ్ పరీక్షలు చేయించుకుంటే మంచిది.

మద్యం తాగిన వాహనదారులకు జరిమానా

ప్రజాశక్తి-విజయవాడ: మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి న్యాయ స్థానం రూ.10 వేల చొప్పున జరిమానా విధించింది. నగర పోలీసు కమిషనర్ (సి.పి) కార్యాలయం తెలిపిన వివరాల ప్రకారం...నగరలోని 2వ ట్రాఫిక్ పోలీస్టేషన్ పరిధిలో ఏడు కేసుల్లో, 4వ ట్రాఫిక్ పోలీస్టేషన్ పరిధిలో నాలుగు కేసులలోని మొత్తం 11 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపిన వారిపై కేసు నమోదు చేసి పోలీసులు కోర్టులో హాజరుపరచగా, ఒక్కొక్కరికి రూ. పది వేల చొప్పున మేజిస్ట్రేట్ జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా సి.పి ఒక ప్రకటన విడుదల చేస్తూ...ప్రతి రోజు ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని కోరారు.

ఉపాధి కూలీలకు 72 లక్షల పని దినాలు లక్ష్యం : కలెక్టర్

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: ఉపాధి హామీ చట్టం ద్వారా జిల్లాలో ఈ ఏడాది 72 లక్షల పనిదినాలు కల్పించాలన్న లక్ష్యాన్ని అధిగమించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఇప్పటివరకు 32.22 లక్షల పని దినాలను కల్పించామని, కూలీలకు సరాసరి రోజువారీ 255 రూపాయలు వేతనాన్ని అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లి గ్రామా సమీపంలో నిర్వహిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామి చట్టం పనులను బుధవారం జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు ఆకస్మికంగా పరిశీలించి ఉపాధి కూలీలతో ముచ్చటించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ ఈ ఏడాది ఎన్టీఆర్ జిల్లాలో ఉపాధి హామి చట్టం కింద కూలీలకు 72 లక్షల పని దినాలను కల్పించాలనే లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకొని అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కొత్తూరు తాడేపల్లి సమీపంలో 4 ఎకరాల విస్తీర్ణం కలిగిన గోవిందరావు చెరువును ఉపాధి హామీ పనుల ద్వారా అభివద్ధి చేస్తున్నామన్నారు. ఇందుకు 3 వేల 500 పనిదినాలను కల్పించాల్సి ఉండగా ఇప్పటివరకు 2 వేల 200 పని దినాలను పూర్తి చేయడం జరిగిందన్నారు. పనిచేసిన కూలీలకు సకాలంలో వేతనాలను చెల్లిస్తున్నామన్నారు. రూరల్ మండలంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ ప్రమోద్ కుమార్ నిర్లక్ష్యం కారణంగా 40 మంది కూలీల రెండు రోజుల హాజరును అప్లోడ్ చేయని కారణంగా వేతనాలు అందలేదని కూలీలు తన దష్టికి తీసుకువచ్చారన్నారు. సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ నుండి వేతనాన్ని రికవరీ చేసి కూలీలకు వేతనం చెల్లించాలని డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ ను ఆదేశించామన్నారు. ఈ ఏడాది నూరు శాతం పనిదినాలు కల్పించి జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు సమన్వయంతో పనిచేయాలని అధికారులను సిబ్బందిని ఆదేశించామన్నారు. ముందస్తు ప్రణాళికతో మైనర్ ఇరిగేషన్ ట్యాంక్ లు, పంటకాలువలు, పంటబోదులు, డొంకరోడ్లు అభివద్ధి చేయడం, కందకాలు తవ్వడం వంటి పనులను చేపట్టాలన్నారు. ఉపాధిహామీ కూలీలకు వారు చేసిన పనుల ఆధారంగా రోజుకు సగటున 272 రూపాయలు వేతనం అందించేలా పనులు చేపట్టాలన్నారు. కూలీలు అవసరమైతే ఒక గంట అదనంగా పనులు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కూలీల మస్తరు పని వివరాలు ఏ రోజుకారోజు నమోదు చేసి సకాలంలో వేతనాలను చెల్లించేందుకు కషి చేయాలన్నారు. వేసవి దష్ట్యా కూలీలకు త్రాగు నీరు సౌకర్యం, ఓ అర్ ఎస్ ప్యాకెట్స్ , ప్రాథమిక చికిత్స కిట్లను సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు తెలిపారు.

మానవ అక్రమ రవాణా నివారణకు చర్యలు

ప్రజాశక్తి-విజయవాడ

పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలోని నిడమానూరులోని నారాయణ జూనియర్ కళాశాల (రామన్ భవన్)లోని విద్యార్థులకు మానవ అక్రమ రవాణా, సోషల్ మీడియా ద్వారా సైబర్ నేరాలు ఏవిధంగా జరుగుతున్నాయి తదితర అంశాలపై బుధవారం పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమన్ని నిర్వహించారు. పొక్సో యాక్ట్ గురించి, డైయల్ 100, 112, దిశ యాప్ వలన కలిగే ఉపయోగాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఎల్.హెచ్.ఎమ్.యస్, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటం తదితర అంశాలపై వివరించారు. మహిళా సంబంధిత నేరాల గురించి దిశా అధికారులు వారి సిబ్బందితో అవగాహన కల్పించారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని మూలపాడు, గుంటుపల్లి రైల్వే వాగన్ వర్క్ షాప్ ఏరియాల్లోని వివిధ ప్రదేశాలలో గల ఏరియాలోని చేరువ వాహనం ద్వారా పలు నేరాలు, వాటి నివారణపై పోలీసు అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. చిన్నపిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంటే ఏంటి అనే విషయాల గురించి నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై కూడా వివరించారు. చిన్న చిన్న వీడియోల రూపంలో ఎల్ఇడి స్క్రీన్‌పై ప్రదర్శించి అవగాహన కల్పించారు.

షేక్ రాజా ఆసుపత్రిలో తాగునీరు ఏర్పాటు

ప్రజాశక్తి-వన్‌టౌన్: షేక్ రాజా సాహెబ్ మినీ జనరల్ ఆసుపత్రిలో రోగులకు చల్లని తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ వాణిశ్రీ ఆసుపత్రి ప్రక్కనే వున్న కెబిఎన్ కళాశాల పాలకవర్గంతో మాట్లాడటంతో కళాశాల కార్యదర్శి తునుగుంట్ల శ్రీనివాస్ ప్రతిరోజూ వారికి తమ ప్రాంగణం నుండి తాగునీరు అందించే ఏర్పాటు చేశారు. నిత్యం వందలాది మంది రోగులు పిల్లలు, పెద్దలు, ముఖ్యంగా గర్భిణులు కూడా ఆసుపత్రికి వస్తుండటంతో ఎనస్తిషియా డాక్టర్ సాయిరామ్ కూలింగ్ క్యాన్లు విరాళంగా ఇచ్చారు. కొత్తపేట శిరీష్ మినరల్ వాటర్ యజమాని పోతిన జోగారావు రోగులకు అవసరమయ్యే కూలింగ్ వాటర్ ఉచితంగా సరఫరా చేసేందుకు ముందుకు వచ్చారు. బుధవారం కూలింగ్ వాటర్ సరఫరాని సూపరింటెండెంట్ డాక్టర్ వాణిశ్రీ, డాక్టరు సాయిరామ్ ప్రారంభించారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-వన్‌టౌన్: టీడీపీ సీనియర్ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) సౌజన్యంతో, తెలుగుదేశం నాయకులు బుద్దా వెంకన్న, నాగుల్ మీరా ఆధ్వర్యంలో కేశినేని ఫౌండేషన్ వారిచే మజ్జిగ పంపిణీ బుధవారం 37వ డివిజన్ కాళేశ్వరరావు మార్కెట్, అమ్మ హోటల్ జెండా చెట్టు వద్ద జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి), టిడిపి నాయకులు షేక్ ఆషా, ఈగల సాంబ, బూదాల నందకుమారి, మువ్వ విజయశ్రీ, భాగ్యశ్రీ, సునీత, రాజు, జాహిద్, దవులూరి బాబురావు, దంగేటి శివరాం ప్రసాద్, పట్నాల రమణ, కర్రీ కిరణ్ కుమార్ కేకే, గుండు సుధాకర్, భోకం సత్తిబాబు, ముద్దాన నారాయణరావు, లంకలపల్లి వాసు, శ్రీలం దుర్గారావు, దుర్గారావు, బొమ్మిడి రాము, రాజగిరి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ విష్ణు పర్యటన

ప్రజాశక్తి-విజయవాడ: అర్హులందరికీ జగనన్న ప్రభుత్వం లబ్ధి చేకూరుస్తోందని సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 24వ డివిజన్ 91 వ వార్డు సచివాలయ పరిధిలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. స్థానిక కార్పొరేటర్ కుక్కల అనితతో కలిసి ఎమ్మెల్యే విశాలాంధ్ర రోడ్డు, గద్దె బాబూరావు వీధులలో పర్యటించారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ.. వారి నుండి ఎమ్మెల్యే సలహాలు, అర్జీలు స్వీకరించారు. గద్దె బాబూరావు వీధిలో మిగిలిపోయిన రహదారి నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయవలసిందిగా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ...గత టిడిపి ప్రభుత్వంలో ప్రజలకు ఏమి చేశారో చెప్పగలరా అంటూ ప్రశ్నించారు. తమ ప్రభుత్వం అటు సంక్షేమం, ఇటు అభివృద్ధి చేస్తున్నామన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

ప్రజాశక్తి-సింగ్‌నగర్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో సెంట్రల్ నియోజకవర్గాన్ని అభివద్ధిలో మేటిగా నిలుపుతామని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 58వ డివిజన్‌లో రూ. 60 లక్షల విలువైన అభివద్ధి పనులకు నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానికులతో కలిసి బుధవారం ఆయన భూమిపూజ నిర్వహించారు. అనంతరం విష్ణు మాట్లాడుతూ ప్రజలకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా ప్రతి కాలనీలోనూ సకల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. మురుగునీటి పారుదల వ్యవస్థ, సౌకర్యవంతమైన రహదారులు, పుష్కలమైన తాగునీరు, మెరుగైన విద్యుత్ వ్యవస్థ వంటి కనీస వసతులను కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అవుతు శ్రీనివాసరెడ్డి, అఫ్రోజ్, వసంత్, తోపుల వరలక్ష్మి, గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్ల సేవలు అభినందనీయం : కైలే

వాలంటీర్లను సత్కరిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

అవనిగడ్డలో వాలంటీర్లను సత్కరిస్తున్న తుంగల సుమతీదేవి

ప్రజాశక్తి-పెదపారుపూడి

రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో పారదర్శకంగా ప్రజలకు అందించటంలో వాలంటీర్లు చేస్తున్న సేవలు వెలకెట్టలేనివని పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ అభినందించారు. మండలంలోని భూషణగుళ్ళ, దోసపాడు, మోపర్రు గ్రామాల సచివాలయాల పరిధిలోని వాలంటీర్లను దోసపాడు కళ్యాణ మండపంలో శాలువాలతో సత్కరించి ప్రశంసా పత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా బుధవారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ చరిత్రలోనే వాలంటీర్ వ్యవస్థను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టి, పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించటానికి నిర్విరామంగా కషి చేస్తున్న వాలంటీర్లను తన చేతులు మీదుగా సత్కరించటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గ్రామాల్లో వాలంటీర్‌గా ప్రజలకు మీ సేవలు అందిస్తుంటే, నియోజకవర్గస్థాయిలో తాను కూడా ఒక వాలంటరీగా ప్రజలకు సేవ చేస్తున్నానని ఎమ్మెల్యే వివరించారు. అనంతరం వాలంటీర్లు అందరూ కలిపి ఎమ్మెల్యేలు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, జెడ్పీటీసీ మండవ దేదీప్య, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోళ్ళ సోమేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి మూల్పూరి హరీష, ఎంపీడీవో టి. సీతామహాలక్ష్మి, తహశీల్దార్ వరుకూటి నాగభూషణం, సర్పంచులు వికతి స్వాతి, ప్రత్తిపాటి హర్షవర్ధన్ రావు, నాగదేసి సుబ్రహ్మణ్యం, అప్పికట్ల ఆశాజ్యోతి, జువనపూడి రాజు, తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ :** గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ, వార్డు వాలంటీర్లు చేస్తున్న సేవలు అభినందనీయమని ఎంపీపీ తుంగల సుమతి దేవి ప్రశంసించారు. బుధవారం మండల పరిధిలోని దక్షిణ చిరువోలు లంక గ్రామంలోని వాలంటీర్లను ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సనకా సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీపీ సుమతీదేవి మాట్లాడారు. వాలంటీర్లు గ్రామస్తులతో ఐక్యంగా ఉంటూ వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. పరిష్కరించలేని సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల చెంతకు చేరుస్తున్న వాలంటీర్లను ప్రతి ఒక్కరూ అభినందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, ఇన్‌ఛార్జి ఎంపీడీవో పి.శైలజ కుమారి, వైసిపి నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, కో ఆప్షన్ సభ్యులు నజీర్ భాష తదితరులు పాల్గొని సేవారత్న, సేవా మిత్ర అవార్డులు పొందిన వాలంటీర్లను సత్కరించారు.

200 బాండ్ల కొనుగోలు అభినందనీయం

కెడిసిసిబి ఛైర్మన్ నాగేశ్వరావు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

రిజర్వ్ బ్యాంక్ వారి అనుమతితో శాశ్వత రుణ సాధన బాండ్లను జిల్లాలో మొట్టమొదటిగా కౌతరం సొసైటీ రూ.2 కోట్లు విలువ గల 200 బాండ్లను కొనుగోలు చేయడం అభినందనీయమని కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరావు అన్నారు. విజయవాడ కేడీసీసీ బ్యాంకు ప్రాంతీయ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన చేతుల మీదుగా బాండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ బ్యాంక్ నిర్వహణలో కవుతరం సొసైటీ బ్యాంక్ ఛైర్మన్ వడ్లమూడి నాగమోహన్ బాగా కృషిచేస్తున్నారన్నారు. ఉచిత మెగా మెడికల్ క్యాంపులు, తదితర సామాజిక సేవలను కొనియాడారు. ఎండి శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ కవుతరం సొసైటీ వారు చేస్తున్న దీర్ఘకాలిక, స్వల్ప కాలిక రుణ సదుపాయాలు బాగా ఉన్నాయన్నారు. కొత్తగా ఇస్తున్న ఎరువులు, బంగారంపై రుణాలు సేవలు, వాహనాల సదుపాయాలను వ్యాపార అభివృద్ధి కార్యక్రమాలను మిగిలిన సొసైటీ సంఘం వారు కూడా ఆదర్శంగా తీసుకుని వ్యాపార పరిధిని విస్తరించుకుని రైతులకు సేవలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీఈఓ శ్యామ్ మనోహర్, జిఎం చంద్రశేఖర్, ఏపీ సి ఓ బి జిఎం మణి తదితరులు పాల్గొన్నారు.

బాండు పేపర్లు అందజేస్తున్న తన్నీరు నాగేశ్వరరావు

పుసులూరు రవికిరణ్‌కు అభినందన

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్

బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామానికి చెందిన యువ గ్రాడ్యుయేట్ ఇంజనీర్ పుసులూరు రవికిరణ్ యుపిఎస్‌సి విడుదల చేసిన సివిల్ ఫలితాల్లో అఖిల భారత స్థాయిలో 694వ ర్యాంకు సాధించారు. ఈ ర్యాంకు సాధించడం పట్ల రంగన్నగూడెం గ్రామ ప్రముఖులు,సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎంపీటీసీ సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, ఎంపీసీఎస్ అధ్యక్షులు మొవ్వ శ్రీనివాసరావు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు తుమ్మల దశరథ రామయ్య తదితరులు అభినందనలు తెలిపారు.

మూడేళ్లుగా మజ్జిగ పంపిణీ అభినందనీయం

ప్రజాశక్తి-చల్లపల్లి

లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయమని చల్లపల్లి సిఐ బి.భీమేశ్వరరవికుమార్, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి అన్నారు. లయన్స్ క్లబ్ చల్లపల్లి శాఖ అధ్యక్షులు ఏ.ఎల్.ఆర్.కే ప్రసాద్ ఆధ్వర్యంలో చల్లపల్లి బందరు రోడ్డులో బస్టాప్, ఆటో స్టాప్ వద్ద బాటసారులు, ప్రయాణికుల కోసం మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేశారు. చల్లపల్లి సిఐ బివి రవికుమార్ సర్పంచ్ పైడి పాముల కృష్ణకుమారి సంయుక్తంగా ప్రారంభించారు. సిఐ మాట్లాడుతూ మూడేళు ్లగా ఇక్కడ కూలింగ్ వాటర్ చలివేంద్రం ప్రతిరోజూ నిర్వహిస్తున్న నర్రా సాయిబాబును అభినందించారు. మాజీ అధ్యక్షులు ఎస్‌జిఎ బాషా, వరదా హరిగోపాల్, తగిరిశ సాంబశివరావు, కొల్లిపర మధు, సభ్యులు ఎంవీ కృష్ణారావు, మోపిదేవి వెంకటేశ్వరరావు, రాయపాటి రాధాకృష్ణ పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న సిఐ భీమేశ్వర రవికుమార్, సర్పంచ్ కృష్ణకుమారి

ఎయిర్‌పోర్టులో ఏర్పాట్లు పరిశీలిస్తున్న డిప్యూటీ సిఎం అంజాద్‌భాష

7 నుంచి హజ్‌యాత్రలు ప్రారంభం : డిప్యూటీ సిఎం

ప్రజాశక్తి-గన్నవరం

రాష్ట్రం నుంచి తొలిసారిగా హజ్ యాత్రికుల ప్రయాణం విజయవాడ అంతార్జాతీయ విమానాశ్రయం నుంచి ప్రారంభం అవుతుండటం ఒక సరికొత్త అధ్యాయమని డిప్యూటీ సిఎం అంజాద్ బాషా అన్నారు. జూన్ ఏడో తేదీ నుంచి విజయవాడ అంతార్జాతీయ విమానాశ్రయం నుంచి రాష్ట్రానికి చెందిన హజ్ యాత్రికుల రాకపోకల ప్రారంభం కానున్న నేపథ్యంలో అయన ఆంధ్రప్రదేశ్ స్టేట్ హజ్ కమిటీ ఛైర్మన్ బద్వేల్ షెక్ గౌసల్ ఆజాంతో కలిసి బుధవారం విమానశ్రయాన్ని క్షుణ్ణంగా పరిశిలించారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం డైరెక్టరు లక్ష్మీకాంత్‌రెడ్డి, భద్రతాధికారి వెంకటరత్నం, సిబ్బందితో కలిసి విమానాశ్రయ ప్రాంగణం అంతా పరిశీలించారు. డిపార్చర్, అరైవల్ , కస్టమ్స్ ఏరియాలను పరిశీలించారు. వివరాలను అడిగితెలుసుకున్నారు . ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం అంజాద్ బాషా మాట్లడుతూ జూన్ 7 న మొదటి విమానం హజ్ యాత్రకు 155 మంది హజిలు బయలుదేరతారన్నారు. 22 వరకూ ప్రతిరోజూ నిత్యం హజిలు ప్రత్యేక విమానాల్లో వెళ్లి వస్తుంటారన్నారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ సభ్యులు, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా , హజ్ కమిటి సిఇవో ఎల్ అబ్దుల్ ఖాదీర్, హజ్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక శక్తులను ఉపేక్షించేది లేదు : సిఐ

ప్రజాశక్తి-గుడివాడ

వివరాలు వెల్లడిస్తున్న సిఐ తులసీధర్

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించిది లేదని టూటౌన్ సిఐ బి.తులసీధర్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో వ్యభిచార గృహ నిర్వాహకురాలు, విటులను మీడియా ఎదుట హాజరుపర్చారు. ఈ సందర్భంగా సిఐ తులసీధర్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ పి.జాషువా ఆదేశాల మేరకు గుడివాడ డిఎస్పీ శ్రీకాంత్ అధ్వర్యంలో పక్కా సమాచారం మేరకు స్థానిక సత్యనారాయణపురంలో నిర్వహిస్తున్న వ్యభిచార గృహంపై మంగళవారం అర్ధరాత్రి 2 టౌన్ పోలీసులు దాడులు నిర్వహించారు. వ్యభిచార కేంద్ర నిర్వాహకురాలు శిరీష 2018 నుండి నాలుగుసార్లు అదుపులోకి తీసకున్నామన్నారు. ఆమెపై రౌడీషీట్ కూడా తెరిచామన్నారు. దాడుల్లో గుర్తించిన ఇద్దరి మహిళలను పునరావాస కేంద్రానికి తరలించామన్నారు. ఈ దాడుల్లో ముగ్గురు విటులు, వ్యభిచార గృహ నిర్వాహకురాలిని అరెస్టు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మురళీకృష్ణ, ఎఎస్ఐ పాల్గొన్నారు. కానిస్టేబుళ్ళు రమేష్, రామకృష్ణ, రాజేష్, హరిబాబులకు సిఐ తులసీధర్ చేతుల మీదుగా రివార్డులు అందజేశారు.

అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నా

లంకపల్లి సర్పంచ్ రత్నకుమారి

ప్రజాశక్తి-పమిడిముక్కల

నిరంతరం గ్రామ పంచాయతీ సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నానని పమిడిముక్కల మండలం లంకపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ లంకపల్లి గ్రామ వేమూరి రత్నకుమారి చెప్పారు. ఆమె ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నవరత్న పథకాలను ప్రవేశపెట్టి అన్ని తరగతుల ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేస్తున్నారన్నారు. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం ద్వారా వైఎస్సార్ జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు పెద్దఎత్తున జరుగుతున్నాయన్నారు. లంకపల్లి గ్రామాల్లో అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటానికి తనవంతుగా కృషిచేస్తున్నానని చెప్పారు. ముఖ్యంగా గ్రామంలోని ప్రజలకు మౌలిక వసతులు కల్పించటానికి ప్రాధాన్యత ఇస్తున్నానని చెప్పారు. రోడ్లు, తాగునీరు, కరెంటు, పారిశుధ్యం వంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్ఫూర్తితో పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్‌కుమార్ ఆశీస్సులతో లంకపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటానికి నిరంతరం కృషిచేస్తున్నామని చెప్పారు. అమ్మఒడి, నాడు-నేడు, రైతుభరోసా, చేయూత, ఆసర తదితర పథకాల ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్ల నిర్మాణం జరుగుతోందన్నారు.

26న గుడ్లవల్లేరు మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

గుడ్లవల్లేరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం 10.30 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించినట్లు ఇన్చార్జ్ ఎంపీడీవో దిలీప్ కుమార్ తెలిపారు. ఎంపీపీ కొడాలి సురేష్ అధ్యక్షతన సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు.

26న రాజధానిలో ఇళ్ల స్థలాల పంపిణీ

మొదటి పేజీ తరువాయి : 8 వార్డు ఐదుగురికి మంజూరైనట్లు, మొత్తం 64వార్డుల్లోని 11 మందికి ఇళ్ల స్థలాలు మంజూరైనట్లు విఎంసి ప్రాజెక్టు ఆఫీసర్ (యుసిడి) కె.శకుంతల తెలిపారు.

ఉపాధి కార్మికుల సమస్యల పరిశీలన

విస్సన్నపేట : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు విస్సంపల్లి నాగరాజు విస్సన్నపేట మండలంలో తాతకుంట్ల, మారేమండ, చండ్రుపట్ల గ్రామాల్లో ఉపాధి హామీ పని ప్రాంతాల్లో పర్యటించి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలతో ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం అవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహారావు. వెంకటస్వామి పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

రేపు ట్రాఫిక్ మళ్లింపు

విశాఖపట్నం వైపు మళ్లించనున్నట్లు తెలిపారు. చెన్నై నుండి విశాఖపట్నం వెళ్ళే వాహనాలను బోయపాలెం క్రాస్ వద్ద నుండి ఇన్నం గ్రామం, ఏ.బి.పాలెం వల్లూరు, పాండ్రపాడు, పొన్నూరు ,చందోలు,చెరుకుపల్లి , భట్టిప్రోలు , పెనుమూడి బ్రిడ్జ్ మీదుగా అవనిగడ్డ, పామర్రు గుడివాడ హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖపట్నం వైపు మళ్లించనున్నట్లు తెలిపారు. గుంటూరు నుండి విశాఖపట్నం వెళ్ళే వాహనాలను బుడంపాడు మీదుగా తెనాలి, వేమూరు, కొల్లూరు, వెల్లటూరు జంక్షన్ ,పెనుమూడి బ్రిడ్జ్ మీదుగా అవనిగడ్డ, పామర్రు హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖపట్నం వైపు వెళ్లాలని కోరారు. విశాఖపట్నం వైపు నుండి చెన్నై వైపు వెళ్ళు లారీలు, భారీ వాహనములు హనుమాన్ జంక్షన్ వద్ద నుండి గుడివాడ , పామర్రు - అవనిగడ్డ రేపల్లె- బాపట్ల .చీరాల, త్రోవగుంట, ఒంగోలు మీదుగా మళ్లించనున్నట్లు తెలిపారు. రాజమండ్రి నుండి హైదరాబాద్ వైపు వెళ్ళు వాహనములు , దివాన్ చెరువు, ధవళేశ్వరం బ్రిడ్జి, కొవ్వూరు , జంగారెడ్డి గూడెం , అశ్వరావు పేట , సత్తుపల్లి మీదుగా మళ్ళించడం జరుగుతుందన్నారు. విశాఖపట్నం నుండి హైదరాబాద్ వైపు వెళ్ళు లారీలు, భారీవాహనములు హనుమాన్ జంక్షన్ వద్ద నుండి నూజివీడు- మైలవరం, జి కొండూరు, ఇబ్రహీంపట్నం వైపు మళ్లించనున్నట్లు తెలిపారు. . గన్నవరం వైపు నుండి హైదరాబాద్ వెళ్ళు వాహనములు కేసరపల్లి , ముస్తాబాద్,ఇన్నర్ రింగ్ రోడ్ , షైపుల రోడ్, ఇబ్రహీంపట్నం వైపుకు మళ్ళించడం జరుగుతుందన్నారు. హనుమాన్ జంక్షన్ వైపు నుండి హైదరాబాద్ వెళ్ళు వాహనములు గన్నవరం గాంధి బొమ్మఆగిరి పల్లి, జి కొండూరు, ఇబ్రహీంపట్నం వైపు మళ్ళించడం జరుగుతుందన్నారు. పెదకాకాని వైపు నుండి తుళ్లూరు మండలం వెంకట పాలెం వచ్చే వారి వాహనాల పార్కింగ్‌కు తక్కెళ్ళపాడు, ఉప్పలపాడు, నంబూరు, అగాతార పాడు, తక్కేళ్ళ పాడు వైపు నుంచి వచ్చే వాహనాలు కుప్పరావు నుంచి కంతేరు తాటికొండ పెద్దపరిమి తుళ్లూరు రాయపూడి సిడి యాక్సెస్ రోడ్డు రావాలన్నారు. మంగళగిరి టౌన్, ఖాజా, ఆత్మ కూరు, పెదవడ్లపూడి, వైపు నుండి వచ్చే వాహనాలు నిడమర్రు,కురకల్లు,విట్ కాలేజీ జంక్షన్, అసెంబ్లీ వెనుక నుండి,వెలగపూడి చర్చ్ సెంటర్ మీదుగా సీడ్ యాక్సిస్ కి రావాలన్నారు. తాడేపల్లి నుంచి వచ్చే వాహనాలు ఎయిమ్స్ ఆస్పత్రి లోపల నుంచి మంగళగిరి బ్రిడ్జి డాన్ బాస్కో స్కూలు ఎర్రబాలెం కిష్టాయపాలెం, మండడం, మీదుగా వెలగపూడి చర్చ్ దగ్గర కుడివైపుకు తీసుకొని సీడ్ యాక్సెస్ %చీ%9 జంక్షన్కు వచ్చి సీడ్ యాక్సెస్ రోడ్డు కి రావాలన్నారు, విజయవాడ వైపు నుంచి వాహనాలు ఉండవల్లి, ఉండవల్లి కేవ్స్, పెనుమాక మీదుగా కష్ణాయ పాలెం, దాటాక కుడి వైపు మెటల్ రోడ్ లోకి తీసుకొని, వెంకటపాలెం పార్కింగ్ ప్లేస్ రావాలని కోరారు. విజయవాడ వైపు నుంచి వచ్చే వాహనాలు విజయవాడ ఎయిమ్స్ పక్కగా బ్రహ్మానందపురం రైల్వే గేటు నులకపేట మీదుగా ఉండవల్లి సెంటర్ , ఉండవల్లి గుహలు గుహలు, పెనుమాక కృష్ణయ్య పాలెం దాటాక కుడివైపుకు తీసుకొని వెంకటపాలెం పార్కింగ్ కి రావాలని ఐజి కోరారు.

2 వేల నోట్ల కష్టాలు

గొనుగోలు చేశాడు. రూ.275 బిల్లు చెల్లించేందుకు రూ.2వేల నోటు ఇవ్వగా దుకాణాదారుడు తీసుకునేందుకు నిరాకరించారు. లబ్బీపేటకు చెందిన కుమార్ బందరు రోడ్డులోని ఒక మెడికల్ షాపులో మందులు కొనుగోలు చేశాడు. రూ.450 బిల్లు చెల్లించేందుకు రూ.2వేల నోటు ఇవ్వబోగా నిర్వాహకుడు తీసుకోలేదు. ఇలా రూ.2వేల నోట్లను స్వీకరిస్తూనే ఉంటే, రోజు చివరిలో నేను వాటిని కష్టంగలతో మార్చుకోలేని స్థితి నెలకొంటోందని షాపు యజమాని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా బ్యాంకుల్లో డిపాజిట్ చేయడం కూడా కష్టంగా మారుతోందని దుకాణాదారులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా కష్టమర్ల నుండి రూ.2వేల నోట్లను స్వీకరించకూడదని కంపెనీ మేనేజ్‌మెంట్ నుండి కఠినమైన సూచనలు వచ్చాయని షాపింగ్ మాల్స్ కీపర్స్ చెబుతున్నారు. బ్యాంకుల్లో పాన్‌కార్డు, ఆధార్ కార్డులు అడుగుతున్నారని, ఇన్ని నోట్లు రోజు ఎలా వస్తున్నాయని, ఎక్కడ నుంచి వస్తున్నాయనే ప్రశ్నలతో ఇబ్బందులు వస్తున్నాయని కొంత మంది బదులిస్తున్నారు. దుకాణదారులే కాదు, షాపింగ్ మాల్స్, నగల దుకాణాలు, పెట్రోలు బంకులు, రెస్టారెంట్లు ఇలా పలు షాపుల్లో రెండు వేల నోట్లను అంగీకరించడం లేదు. ఇలాంటి సంఘటనలు ప్రస్తుతం నగరంలో ఎక్కడ చూసినా దర్శనమిస్తున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.2వేల నోట్లను చెలామణి నుండి ఉపసంహరించుకోవాలని తీసుకున్న నిర్ణయంతో అగచాట్లు పడుతున్నారు. డిపాజిట్ చేసుకునేందుకు మార్పిడికి నాలుగు నెలల సమయం ఇచ్చినప్పటికీ నోట్ల ద్వారా లావాదేవీలు జరగడం లేదు. దుకాణదారులు రూ.2వేల నోట్లను బ్యాంకుల్లో మార్చుకోవడం తమకు భారంగా మారుతుందనే వ్యాపారులు ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ భయంతో వినియోగదారుల నోట్లను తీసుకునేందుకు తీవ్రంగా నిరాకరిస్తున్నారు. వినియోగదారులు ఎంత పెద్ద మొత్తంలో కొనుగోలు చేసినా ఈ నోట్లను వ్యాపారులు తీసుకోవడం లేదు. ఇదిలా ఉంటే 2వేల నోట్ల మార్పిడి విషయంలో ఆర్‌బిఐ పరిమితిని విధించింది. ఈ నిబంధనల ప్రకారం రోజుకు రూ.20వేల విలువ చేసే 10 రెండు వేల నోట్లను మాత్రమే బ్యాంకుల్లో స్వీకరిస్తున్నారు. మంగళవారం నుంచి బ్యాంకుల్లో మార్పిడులు మొదలయ్యాయి. మరో వైపు గత శుక్రవారం రూ.2వేల నోట్ల ప్రభావం పెద్దగా కనిపించ లేదు. ఆర్‌బిఐ ఉపసంహరణ నిర్ణయం ప్రకటన శుక్రవారం వెలువడిన తర్వాత పెద్ద నోట్ల ప్రవాహం ఒక్కసారిగా పెరిగింది. ప్రజలు నిత్యావసరాల కొనుగోలు నుంచి హోటళ్లు, రెస్టారెంట్లు, తినుబండారాలు, కిరాణా దుకాణాలు, పండ్ల కొనుగోలు, షాపింగ్ మాల్స్, సూపర్ మార్కెట్‌లలో దాదాపు 70 శాతం మంది రూ.2వేల నోట్లను బయటకు తీస్తున్నారు.

నిస్వార్థ ప్రజాసేవ కమ్యూనిస్టుల ధ్యేయం

తిప్పికొట్టాలన్నారు. దళితులు, గిరిజనుల తరపున ఉద్యమించేందుకు, రాజ్యాంగ పరిరక్షణకు కమ్యూనిస్టు పార్టీలు పనిచేస్తున్నాయన్నారు. ఉన్నత సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్న వామపక్షాలకు ఎంఎల్‌వి వంశీ తన వంతు సహకారం అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యాలయాన్ని వర్గపోరాట కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అజ్జీర వెంకటేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు, వెన్నూతల సర్పంచ్ టి.వి.రామ్మోహనరావు, ఎంపిపి వి.సరోజిని, వైస్ ఎంపిపి-2 కె.చంద్రశేఖర్, సిపిఎం జిల్లా నాయకులు కళ్లం వెంకటేశ్వరరావు, సిఐటియు, సిపిఎం శ్రేణులు, అభిమానులు, సానుభూతిపరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

పేదరికాన్ని దూరం చేసేది చదువొక్కటే

చెక్‌లను అందజేశారు. ఈ సందర్భంగా విజయవాడ కలెక్టరేట్ నుండి కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన 29,462 విద్యార్థులకు సంబంధించి 26,687 మంది తల్లుల ఖాతాల్లో 29 కోట్లు 34 లక్షల 51 వేల రూపాయలను జమ చేసినట్లు తెలిపారు. ఎంతో మంది విద్యార్థులు ప్రతిభ ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితుల కారణంగా మధ్యలోనే చదువు ఆపేస్తున్న సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల ఇబ్బందులను తెలుసుకున్న ముఖ్యమంత్రి అర్హత కలిగిన ప్రతి పేదవిద్యార్థికీ ఉన్నత చదువులను అందించాలన్న లక్ష్యంతో జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా పూర్తి ఫీజు రీయింబర్సుమెంట్‌ను క్రమం తప్పకుండా తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నారన్నారు. ఐటిఐ, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్, మెడికల్ తదితర కోర్సులు చదివే పేద విద్యార్థులు ఆయా కళాశాలల యజమాన్యాలకు చెల్లించాల్సిన ఫీజు మొత్తాన్ని మూడు నెలలకు ఒకసారి విద్యార్థుల తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం జమచేస్తోందన్నారు. ఉన్నత విద్యను ప్రోత్సహించేందుకు ఫీజు రీయింబర్సుమెంట్‌తోపాటు భోజన వసతి సౌకర్యాలకు కూడా ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. దాదాపు 40 నైపుణ్యాలలో మైక్రోసాఫ్ట్ సంస్థ ద్వారా విద్యార్థులకు శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ప్రభుత్వం సర్టిఫికెట్లను అందజేస్తుందన్నారు. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ చైర్మన్లు పి.గౌతమ్ రెడ్డి, అడపా శేషు, యం. శివరామ కృష్ణ, తోలేటి శ్రీకాంత్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ జమల పూర్ణమ్మ, గీతాంజలి దేవి, ఇంచార్జ్ సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణి జె. సునీత , వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

మచిలీపట్నం నుండి కృష్ణాజిల్లా కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ జగనన్న విద్యా దీవెన పథకం కింద జిల్లాలో రూ.25.50 కోట్ల జమ చేసినట్లు చెప్పారు. జగనన్న విద్యాదీవెన పూర్తి ఫీజు రియింబర్సుమెంటు కింద జనవరి - మార్చి 2023 రెండో త్రైమాసికానికి కృష్ణాజిల్లాలో 25,892 మంది విద్యార్థులకు రూ.25 కోట్లు 50 లక్షల 18 వేల 753లు 22,883 మంది తల్లుల ఖాతాలకు జమ చేసినట్లు చెప్పారు. జిల్లాలో ఎస్సీ వెల్ఫేర్‌కు సంబంధించి 186 మంది విద్యార్థులకు 23.57 లక్షలు, ఎస్టీ వెల్ఫేర్ 476 మంది విద్యార్థులకు రూ.38.26 లక్షలు, బీసీ వెల్ఫేర్‌కు సంబంధించి 14,754 మంది విద్యార్థులకు రూ.1399.84 లక్షలు, ఇబీసీ వెల్ఫేర్ 2,577 విద్యార్థులకు రూ.319.53 లక్షలు, కాపు వెల్ఫేర్ 5,574 మంది విద్యార్థులకు రూ.550.36 లక్షలు, ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ 2014 మంది విద్యార్థులకు రూ.184.66 లక్షలు, క్రిష్టియన్ వెల్ఫేర్ 311 మంది విద్యార్థులకు రూ.33.96 లక్షలు, మొత్తం 25,892 మంది విద్యార్థులకు సంబంధించి 22,883 మంది తల్లుల ఖాతాలకు రూ 25 కోట్లు 50 లక్షల 18 వేల 753 రూపాయల విద్యాదీవెన డబ్బులు జమ చేసినట్లు చెప్పారు. అనంతరం రూ.25. 50 కోట్ల నమూనా చెక్కును విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు జిల్లా కలెక్టరు అందచేశారు. పలువురు విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, ముడా చైర్‌పర్సన్ బొర్రా నాగ వెంకట దుర్గ భవాని విఠల్, మచిలీపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ సలార్ దాదా, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిణి కె.సరస్వతి, జిల్లా బీసీ సంక్షేమ, సాధికారత అధికారి ఏ. శ్రీనివాసరావు, జిల్లా ఎస్‌టి సంక్షేమ అధికారి ఫణి ధూర్జటి, పలువురు విద్యార్థిని విద్యార్థులు, తల్లితండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్టు దాసరి కామేశ్వరరావుకు కన్నీటి వీడ్కోలు

నివాళులర్పించిన కలెక్టర్ డిల్లీరావు, సిపిఎం రాష్ట్ర నేత బాబూరావు

ప్రజాశక్తి - గన్నవరం : సీనియర్ జర్నలిస్ట్, ప్రజాశక్తి విజయవాడ రూరల్ మండల విలేకరి దాసరి కామేశ్వరరావు అంత్యక్రియలు బుధవారం జరిగాయి. మధ్యాహ్నం బంధువులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, జర్నలిస్టులు, వివిధ పార్టీల నేతల అశ్రునయనాల మధ్య అంతిమయాత్ర జరిగింది. నున్న శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. ముందుగా ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, డ్వామా పీడీ జె.సునీత తదితర అధికారులు కామేశ్వరరావు భౌతికకాయంపై పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అలాగే సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, ఎఎంసి మాజీ చైర్మన్ కొమ్మా కోటేశ్వరరావు, రూరల్ మండల జడ్‌పిటిసి సభ్యులు సువర్ణ రాజు, కొనకళ్ల జగన్నాథం (బుల్లయ్య), సర్పంచులు శీలం రంగారావు, కాటూరి సరళ శ్రీనివాసరావు, గన్నవరం ఎంపిపి అనగాని రవి, టిడిపి నాయకులు గూడవల్లి నరసయ్య, బొప్పన హరి, గొడ్డళ్ల చిన్న రామారావు, ఎపిడబ్ల్యుజెఎఫ్ కృష్ణాజిల్లా అధ్యక్ష కార్యదర్శులు జె.వెంకటప్పయ్య, వై.శ్రీనివాసరావు, ప్రజాశక్తి ఉమ్మడి కృష్ణాజిల్లా కన్వీనర్, ఎపిడబ్ల్యుజెఎఫ్ నగర కార్యదర్శి ఎం.బి.నాథన్ తదితరులతోపాటు పలువురు జిల్లా, మండల స్థాయి అధికారులు, పలు పార్టీల నాయకులు దాసరి కామేశ్వరరావు భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అంతిమయాత్రలో నూజివీడు డిఎస్‌పి అశోక్ కుమార్ గౌడ్, బండి మురళి కిషోర్ తదితరులు పాల్గొన్నారు. జర్నలిజంలో కామేశ్వరరావు చేసిన సేవలను కొనియాడారు.

సుమాంజలికి ఎయు డాక్టరేట్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కెమికల్ ఇంజనీరింగ్ (బయో టెక్నాలజీ విభాగం)లో పరిశోధన చేసిన విజయవాడకు చెందిన అవనిగడ్డ సుమాంజలి ఆంధ్రా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందారు. ఆమె తల్లిదండ్రులు అవనిగడ్డ పున్నారావు, చలమాల పద్మావతి. ఆచార్య వంగలపాటి మీనా పర్యవేక్షణలో సమాంజలి విజయవంతంగా పరిశోధన పూర్తి చేశారు. ఆమె ఆంధ్రా యూనివర్సిటీలో ఎంటెక్ (బయో టెక్నాలజీ) పూర్తి చేసిన అనంతరం అదే యూనివర్సిటీలో పిహెచ్‌డి చేశారు. బయోటెక్నాలజీలో "స్టడీస్ ఆన్ ద ఎఫెక్ట్ ఆఫ్ క్లోరోపైరిఫాస్ అండ్ మలాథియాన్ ఆన్ సాయిల్ మైక్రోబయల్ డైవర్సిటీ అండ్ బయోరెమిడియేషన్ యూసింగ్ ద ఐసోలేటెడ్ బాక్టీరియా కెఎస్‌సిఎం-08 బాసిల్లస్ సఫెన్సిస్" అనే అంశంపై చేసిన పరిశోధనకుగాను సుమాంజలికి డాక్టరేట్ లభించింది.

ఉపాధి నిధులను కుదిస్తున్న కేంద్రం : వైఎస్

పామర్రు : కృష్ణాజిల్లా పామర్రు మండలం జమీగోల్వేపల్లి గ్రామంలో బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వై.నరసింహారావు పర్యటించి ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నరసింహారావుతోపాటు ప్రజా సంఘాల నాయకులు ఒడుగు గంగాధర్ ప్రసాద్, ముళ్ళపూడి విల్సన్, కాటూరు నాగభూషణం తదితరులు ఉపాధి హామీ కూలీలను కలిసి వారితో మాట్లాడారు. ఈసందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి ప్రతి సంవత్సరం అంచలంచలుగా బడ్జెట్‌ను కుదిస్తోందని విమర్శించారు. గతంలో ఇచ్చిన మౌలిక సదుపాయాలను రద్దు చేసిందని, ఒకపక్క ప్రతి కుటుంబానికి ఉపాధి కార్డు ఇవ్వాలని చెబుతూ మరోపక్క బడ్జెట్లో నిధులకు కోత విధిస్తోందని అన్నారు. ఉపాధి కార్మికుల సమస్యలపై ఈనెల 29న మచిలీపట్నం కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే నిరసన కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జమ్మి గుల్లేపల్లి సచివాలయ అధికారి కనకరాజుకు నేతలు అందజేశారు.

కార్మికుల సమస్యలు తెలుసుకుంటున్న వైఎస్ తదితరులు

ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ అయిన శ్రీ రామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మధిర బ్రాంచ్ వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపుపది ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిష్టర్ తనఖా చేయించుకొని గున్నం భూషిరెడ్డి తండ్రి : వెంకటనర్సి రెడ్డి, వయస్సు : 40సం॥లు, నివాసం : ఇ.నెం. 6-34/1, కోనాయపాలెం శివారు, కాండ్రుపాడు గ్రామం, చందర్లపాడు మండలం,యన్.టి.ఆర్. జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకంగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింట్ బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి -01 : యన్.టి.ఆర్ జిల్లా, నందిగామ రిజిస్ట్రారు వారి యిలాకా,చందర్లపాడు మండలం, కాండ్రపాడు పంచాయితీ కోనాయపాలెం గ్రామ రెవిన్యూ తాలూకా,R.S.No. 235/6రులో మాకు హక్కు గల య. 0.06 శెంట్లు లేక 290.4 చ॥గ॥, డాక్యుమెంట్ నెం. 2670/2023 స్థలమునకు హద్దులు : **తూర్పు :** సిమెంట్ రోడ్డు, **పడమర :** గున్నం భూషిరెడ్డి ఆస్తి, **దక్షిణము :** రేపాల గురువా రెడ్డి గారి స్థలము, **ఉత్తరం :** కోనాల పూర్ణ చంద్రారెడ్డి గారి ఇల్లు

షెడ్యూలు ఆస్తి -02 : యన్.టి.ఆర్ జిల్లా, నందిగామ రిజిస్ట్రారు వారి యిలాకా,చందర్లపాడు మండలం, కాండ్రపాడు పంచాయితీ కోనాయపాలెం గ్రామ రెవిన్యూ తాలూకా, H.No.1-39, R.S.No. 235/6 రులో మాకు హక్కు గల య. 0.04 1/2 శెంట్లు లేక 217.8 చ॥గ॥, డాక్యుమెంట్ నెం. 2013/2023 స్థలమునకు హద్దులు : **తూర్పు :** మా తాలూకా స్థలం, **పడమర :** కొనాల వెంకటరావమ్మ గారి స్థలము, **దక్షిణము :** రేపాల గురువా రెడ్డి గారి ఇల్లు, **ఉత్తరం :** గున్నం వెంకటరెడ్డి గారి ఆస్థి.

షెడ్యూలు ఆస్తి -03 : యన్.టి.ఆర్ జిల్లా, నందిగామ రిజిస్ట్రారు వారి యిలాకా,చందర్లపాడు మండలం, కాండ్రపాడు పంచాయితీ కోనాయపాలెం గ్రామ రెవిన్యూ తాలూకా,H.No.3-169, R.S.No. 235/6 రులో మాకు హక్కు గల య. 0.04 1/2 శెంట్లు లేక 217.8 చ॥గ॥,డాక్యుమెంట్ నెం.2014/2023 స్థలమునకు హద్దులు : **తూర్పు :** మా తాలూకా స్థలం, **పడమర :** ఈ రోజున మేము నీకు దాఖలు పరిచిన వున్న ఆస్థి, **దక్షిణము :** రేపాల గురువారెడ్డి గారి ఇల్లు, **ఉత్తరం :** కొనాల చిన్న కోటి రెడ్డి గారి ఇల్లు.

దండా సుధాకర్
అడ్వకేట్, ఖమ్మం, సెల్ : 9399311809

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
E.P. No. 81/2021 Dispute No. 46/2016

Between :
M/s Shriram Chits Pvt. Ltd., Tenali,
Rep by its legal Manager ... Petitioner/DHR
Vs
Potluri Srinivasa Rao and others
... Respondents / JDRs

JDR 5 :- Anumakonda Veera Venkata Narayana Rao, S/o Surya Prakasa Rao, Hindu, age 45 years, Business and R/o D.No. 30-5-22, Durga Agraharam, Vijayawada, NTR District.

పై నెంబరు ఇ.పి.లో 81/2021 in Dispute No. 46/2016 లో JDR No.5 మీకు కోర్టు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు సమన్సు చేయించిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు చేయవలసినదిగా కోర్టువారు ఆర్డరు వేస్తూ ది. 22-6-2023న వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫున లాయరుగారి ద్వారా గానీ కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేనియెడల సదరు దావా మరియు పైన తెలిపిన పిటీషన్‌లో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

ఆర్డర్ తేది : 6-4-2023
హియరింగ్ తేది: 22-6-2023

వి.రవిశంకర్,
వాది తరపు న్యాయవాది,
విజయవాడ.
సెల్ : 7842128979

ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు ఉద్యమిద్దాం

ప్రజాశక్తి-యంత్రాంగం

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ చర్యలను ప్రతిఒక్కరూ నిరశించాలని సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పిలుపునిచ్చారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉపాధి కూలీలు చేస్తున్న పని ప్రదేశానికి ఆయా సంఘాల నాయకులు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మండలం పోతేపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులను సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐటియు కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు

మాట్లాడుతున్న వై.నరసింహారావు

ఘంటసాల మండలంలో

మచిలీపట్నం రూరల్ మండలంలో

కూలీలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు కూలి రూ.600 ఇవ్వాలనీ, ఉపాధిహామీ కార్మికుల సంక్షేమం కోసం బోర్డు ఏర్పాటు చేయాలనీ, ఏడాదికి 200 రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్‌చేశారు. గత సంవత్సరం రూ.98 వేల కోట్లు కేటాయించగా ఈ సంవత్సరం రూ.60 వేల కోట్లకు తగ్గించటం దారుణమన్నారు. రెండు పూట్ల కూలీలను పని చేయమనడం, గతంలో ఇచ్చిన టెంట్లు, మజ్జిగ, మంచినీరు తీసివేయడం ఇందుకు తార్కాణమన్నారు. ఆన్లైన్లో మచ్చర్లు వేయడం, వేతన పంపిణీలో జాప్యం చేయటం, వంద రోజులు పని కల్పించకపోవడం, ఇవన్నీ పొమ్మనకొండ పొగ పెట్టడం అన్నట్లుగా ఉందన్నారు. ఉపాధి హామీ పనుల డిమాండ్ల సాధన కోసం ఈ నెల 29న ఉదయం 10 గంటలకు బందరు కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే సామూహిక రాయబారం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం నగర కార్యదర్శి బూరా సుబ్రహ్మణ్యం, రూరల్ కార్యదర్శి సి హెచ్ జయరావు తదితరులు పాల్గొన్నారు. **చల్లపల్లి :** మండల పరిధిలోని మంగళాపురం గ్రామంలో ఉపాధి హామీ పథకం పని ప్రదేశాన్ని బుధవారం ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యద్దనపూడి మధు, సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లాతో కలిసి పరిశీలించారు. కూలీలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సామూహిక రాయబారం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. **పామర్రు:** పామర్రు మండలం జమీగోల్వేపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వై.నరసింహారావు, ప్రజా సంఘాల నాయకులు ఒడుగు గంగాధర్ ప్రసాద్, ముళ్ళపూడి విల్సన్, కాటూరు నాగభూషణం మాట్లాడారు. క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను వారినే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వై.నరసింహరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలోని మోదీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి ఏటేటా క్రమేపి బడ్జెట్ కుదిస్తూ వస్తోందన్నారు. గతంలో ఇచ్చిన మౌలిక సదుపాయాలు రద్దు చేసిందన్నారు. ఓ పక్క ప్రతి కుటుంబానికి ఉపాధి కార్డు ఇవ్వాలని చెబుతూ మరోపక్క బడ్జెట్లో కోత విధిస్తోందన్నారు. ఈ సంవత్సరం రూ.30 వేల కోట్లను తగ్గించిందన్నారు. 100 రోజులు పని కల్పిస్తున్నామని చెబుతున్నా ఆచరణలో 50 రోజులు కూడా పని కల్పించటం లేదన్నారు. ఉపాధి హామీ పథకం పరిరక్షణ కోరుతూ ఈ నెల 29న మచిలీపట్నం కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే నిరసన కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జమ్మిగుల్లేపల్లి సచివాలయ అధికారి కనకరాజుకు అందజేశారు. **ఘంటసాల :** ఘంటసాల మండలం లంకపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం పని ప్రదేశాన్ని బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వాకా రామచంద్ర రావు పరిశీలించి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ యార్లగడ్డ దుర్గాప్రసాద్, మేట్లు అద్దంకి దుర్గాప్రసాద్, డివి సాయి, నలకుర్తి సుధాకర్, ఎల్లమల్లి నాని బాబు, పెనుమాక సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

గన్నవరం : రోహిణి కార్తె సందర్భంగా ఎండలు తీవ్రంగా ఉన్న దృష్ట్యా ఉపాధి కూలీలు పనులను జాగ్రత్తగా చేయాలని, చెట్ల నీడన సేద తీరాలని అల్లాపురం సర్పంచ్ డొక్కు వెంకన్న బాబు కోరారు. బుధవారం అల్లాపురం పరిధిలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు ఏ అవసరమొచ్చినా ఆదుకోవడానికి తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. నిబంధనల ప్రకారం పనులు చేసి కూలి రోజుకు రూ.250 పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అవుటపల్లి శివప్రసాద్, కన్వీనర్లు బలుసుపాటి సురేష్, వైసిపి ప్రెసిడెంట్ చొప్పవరపు బాలచౌరి, సెక్రటరీ ఆరేపల్లి నాగ శంకర్, వార్డ్ నెంబర్లు వెంకటేష్, అచ్చయ్య, మరియదాసు, రాము తదితరులు పాల్గొన్నారు.

అలంకార డిజైన్లలో శిక్షణ

ఉయ్యూరు : ఉయ్యూరు: స్థానిక శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా బుధ వారం విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. రంగు రంగుల పేపర్లతో బొమ్మలు, ఆటవస్తువులు, డిజైన్లు తయారు చేసే విధానాన్ని క్రాఫ్ట్ టీచర్ జి. జగన్నాథ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. కథల పుస్తకాలు చదివించి వాటిలో నీతిని వివరించారు. చిన్న వయస్సునుండి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకుని విజ్ఞానాన్ని సంపాదించుకోవాలని సూచించారు. వేసవి సెలవులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి బి.రమణి కోరారు.

2న అరుణాచలానికి బస్ సర్వీస్

అవనిగడ్డ : ప్రతినెలా ఒకటో తేదీన అరుణాచలం వెళ్లే బస్సు సర్వీసు రెండో తేదీ సాయంత్రం ఏడు గంటలకు అవనిగడ్డ నుండి బయలుదేరుతుందని డిపో మేనేజర్ కె.హనుమంతరావు తెలిపారు. ప్రతినెలా పౌర్ణమికి అరుణాచలం గిరి ప్రదక్షణ కోసం నడపబడుతున్న ఆర్టీసీ స్పెషల్ టూర్ బస్సు వచ్చే పౌర్ణమికి మరిన్ని పుణ్యక్షేత్రాలు దర్శించే విధంగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అర్ధగిరి ఆంజనేయ స్వామి గుడి, కంచి విష్ణు, కంచి కామాక్షమ్మ గుడి, వామనమూర్తి గుడి, బంగారు బల్లి దర్శనం తిరుత్తని(సుబ్రహ్మణ్యేశ్వర స్వామి) ఆలయం అదే చార్జీతో సౌకర్యం కల్పించామని పేర్కొన్నారు. టికెట్లను ఆన్లైన్ ద్వారా గాని ఏటీపీ ఏజెంట్ల వద్ద గాని రిజర్వేషన్ కౌంటర్ వద్ద గాని పొందొచ్చునని తెలిపారు. రానుపోను బస్ చార్జీ రూ.3000గా నిర్ణయించామని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం చరవాణి : 9493610699, 9963658630లో తెలుసుకోవాల్సిందిగా కోరారు.

సిసి కెమెరాల ఏర్పాటు : సిఐ

గుడివాడ : దాతల సహకారంతో సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని, సహకరించిన దాతలకు టూటౌన్ సిఐ బి.తులసీధర్ కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం స్థానిక కాకర్ల వీధిలో దాతలైన సిరిపల్లి చంద్రశేఖర్, మానం ఫణి కుమార్, గణపతి కొండలరావు, తోట తిరుమలరావు, గాంధీ, గోపిల వితరణలో జిల్లా ఎస్పీ జాషువా ఆదేశాల మేరకు గుడివాడ డిఎస్‌పి శ్రీకాంత్ పర్యవేక్షణలో రూ.20 వేల విరాళంతో మూడు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో దాతలు మరింత మంది ముందుకు వస్తే మరిన్ని సమస్యాత్మక ప్రాంతాల్లో దొంగతనాల నివారణకు, ప్రజల శాంతి భద్రతలు కాపాడడానికి సీసీ కెమెరాలు అమర్చేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలి

గుడివాడ :గుడివాడ రూరల్ మండలం మల్లయ్యపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని రైల్వే గేట్ వద్ద మిషన్ లైఫ్ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో ఎ.వి.రమణ ఆధ్వర్యంలో వాహన చోదకులు, ప్రజలకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైల్వే గేటు పడిన సమయంలో ఇంజన్లు ఆపేయటంతో ఇంధనం పొదుపుతో పాటు వాతావరణం వేడి తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒ అండ్ పిఆర్‌డి డి.వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

24 జిడివి 05 : సమావేశంలో మాట్లాడుతున్న డి.ఇ.ఇ రామోజీనాయక్

గృహ నిర్మాణ లక్ష్యాలను సాధించాలి డిఇఇ

గుడివాడ : డివిజన్ పరిధిలోని అన్ని మండలాల డిఇలు, ఎఇలు, వర్క్ ఇన్‌స్పెక్టర్లతో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో గుడివాడ డివిజనల్ గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.రామోజీ నాయక్ అధ్యక్షత వహించి మాట్లాడారు. నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా వైఎస్సార్ జగనన్నకాలనీల్లో ఇళ్ల నిర్మాణాలపై అవగాహన కల్పించారు. జూలై చివరి నాటికి ప్రభుత్వం నిర్దేశించిన 5 లక్షల ఇళ్ల టార్గెట్‌కి అనుగుణంగా మండలాల వారిగా టార్గెట్లను నిర్దేశించుకుని గృహాలు పూర్తి చేసే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని అధికారులను రామోజీనాయక్ ఆదేశించారు.

ఐరిస్ ఆధారంగా రేషన్ పంపిణీ : జెసి

కలెక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ఇకపై ఐరిస్ ఆధారంగా రేషన్ పంపిణీ చేయనున్నట్లు జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ తెలిపారు. ప్రతి నెలా పేదలకు సరకుల పంపిణీ చేసే క్రమంలో వృద్ధులు, కుష్టువ్యాధిగ్రస్తులు, రోజువారి కూలీల వేలిముద్రలు ఈ-పాస్ యంత్రంలో నమోదు కావడం లేదని తమ దృష్టికి వచ్చిందన్నారు. దీన్ని అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక సాంకేతికతతో కూడిన ఐరిస్ పరికరాలను అందుబాటులోకి తెచ్చిందన్నారు. వీటి ద్వారా వేలిముద్రలు పడని రేషన్ లబ్దిదారుల కనుపాపలను నమోదు చేసి సరుకులు తీసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జిల్లా పౌరసరఫరాల అధికారిణి వి. పార్వతి తదితరులు పాల్గొన్నారు.

ఎల్లో ఫీవర్ టీకా ధృవీకరణలు జారీచేస్తే చర్యలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

కేంద్ర, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ఆదేశానుసారం అనధికారిక ఎల్లో ఫీవర్ టీకా ధ్రువీకరణ పత్రాలు జారీ చేయు వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.గీతాబాయి తెలిపారు. ఎల్లో ఫీవర్ అనే వ్యాధి ఏడీస్ ఈజిప్ట్ రకం దోమలు ద్వారా వ్యాపించే ఒక తీవ్రమైన వైరల్ సంక్రమణ వ్యాధని పేర్కొన్నారు. ఆఫ్రికా, మధ్య అమెరికా, దక్షిణ అమెరికా ప్రాంతాలైన ఉష్ణ మండల దేశాల్లో ఈ వ్యాధి ప్రభలంగా ఉంటుందన్నారు.

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-గుడివాడ

స్థానిక సత్యనారాయణపురంలో 15 ఆర్థిక సంఘం నిధులు రూ.13.65 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం పట్టణ వైసీపీ అధ్యక్షుడు గొర్ల శ్రీను శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వంలో గుర్తించిన సమస్యల తక్షణ పరిష్కారానికి ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. వచ్చే నెల మొదటి వారంలో జరిగే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పర్యటన రోజు, గుడివాడ అభివృద్ధికి సీఎం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పల్లపోతు శ్రీనివాసరావు, కాళ్ళకూరి హరిప్రసాద్, సిరిగుడి సన్యాసిరావు, జొన్నవిత్తుల జయరామ్, దండమూడి సీతారామస్వామి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న విజ్ఞాన శిబిరం

ప్రజాశక్తి-చల్లపల్లి

చల్లపల్లి శాఖ గ్రంథాలయంలో బుధవారంనాడు వేసవి విజ్ఞాన శిబిరంలో ముఖ్యఅతిథిగా ఫారెస్ట్ ఆఫీసర్ డిఎల్ అరుణ కుమారి పాల్గొని విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించారు. విద్యార్థులు మంచి అలవాట్లు నేర్చుకోవాలని సూచించారు. మొక్కల్ని పెంచడం అలవాటు చేసుకోవాలన్నారు తద్వారా పర్యావరణ పరిరక్షణతోపాటుగా మానవులకు ప్రాణవాయువు అందుతుందని వివరించారు. పిల్లలతో త్రో బాల్ ఆడించారు. చదవటం రాయటం, స్పోకెన్ ఇంగ్లీష్ వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పి.రవి, ఎండి పాసి, పాఠకులు పాల్గొన్నారు. గ్రంథాలయ అధికారి కె.గణేష్ కుమార్ పర్యవేక్షించారు

క్రికెట్ విజేత గుడివాడ రాజ్ సిసి

ప్రజాశక్తి-గుడివాడ

భీమవరం రెల్లి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల స్థాయి రెల్లి క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో గుడివాడ రాజ్ సిసి క్రికెట్ జట్టు విజేతగా నిలిచింది. స్థానిక పెద్దవీధిలోని శ్రీ వడ్డపోలమాంభ దేవస్థానంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు బుధవారం రాజ్‌సిసి జట్టు సభ్యులను వైసిపి నాయకులు వల్లూరుపల్లి సుధాకర్, కొంకింతల ఆంజనేయ ప్రసాద్ తదితరులు అభినందించారు.

నిరుపేదలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-గుడివాడ

జనసేన పార్టీ నాయకులు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) కుమారుడు మాస్టర్ జయదీప్ ఐదో పుట్టినరోజు సందర్భంగా బుధవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లోని యాచకులు, నిరుపేదలకు నూతన వస్త్రాలు పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జనసేన యూత్ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు షేక్ కరీం, అయ్యప్ప, చరణ్, ఆర్కే యూత్ సభ్యులు పాల్గొన్నారు.

రేపు డాక్టర్ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాలలో సీనియర్ రెసిడెంట్స్ డాక్టర్లు నియామకాలకు వాక్ ఇన్ ఇంటర్వ్యూలు శుక్రవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నామని మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయ కుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనరల్ మెడిసిన్ - 4, జనరల్ సర్జరీ - 4, అనాటమీ - 5, ఫిజియోలజీ - 3, బయోకెమిస్ట్రీ - 4, ఫార్మాకాలజీ - 4, మైక్రో బయాలజీ - 4, పాథాలజీ - 5, ఫోరెన్సిక్ మెడిసిన్ - 3, కమ్యూనిటీ మెడిసిన్ - 4, పీడియాట్రిక్స్ - 1, రెస్పిరేటరీ మెడిసిన్ - 2, ఈఎన్టి - 1, ఆర్థో - 1, అనస్థీసియా - 2, రేడియోలజీ - 2, ఎమర్జెన్సీ మెడిసిన్ - 2 పోస్టులకు నియామకాలు జరుగుతాయని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఎస్ఎస్‌సి, ఎంబిబిఎస్, పిజి డిగ్రీ ధవ పత్రాలు, పిజి మార్కుల లిస్టు, సోషల్ స్టేటస్ ధ్రువపత్రం, ఆధార్ కార్డు, 4 నుండి 10 వ తరగతి వరకు ధ్రువపత్రాలతో హాజరు కావాలని కోరారు.

గోరంత అనుమతులు...కొండంత తవ్వకాలు

శ్రీ లక్ష్మీ స్టోన్ క్రషర్ మైనింగ్‌తో ప్రజలకు ఇబ్బందులు

ప్రజాశక్తి-గంపలగూడెం

మండలంలోని వినగడప రెవెన్యూ పరిధిలో గల శ్రీ లక్ష్మీ స్టోన్ క్రషర్ మైనింగ్ యజమానులు గోరంత అనుమతితో కొండంత తవ్వకాలు చేపడుతున్నట్లు ప్రజల ఆరోపిస్తున్నారు. అనుమతి పొందిన భూమిలో ఉన్న గుట్టలను మాత్రమే తవ్వాల్సి ఉండగా దానికి విరుద్ధంగా భూగర్భంలోకి దాదాపు 50 అడుగుల లోతు మైనింగ్ చేస్తున్నట్లు సమాచారం. మైనింగ్ చుట్టూ గ్రీన్ బెల్ట్ లేనందున చుట్టుపక్కల పంటలు పండుకుండా రైతుల భూములు నాశనమవుతున్నట్లు తెలిపారు. గ్రామానికి చేరువలో ఉన్న ఆ మైనింగ్‌తో శబ్ద, గాలి కాలుష్యంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ మైనింగ్లో కంట్రోల్ బ్లాస్ట్ చేయకపోవడంతో ఆ ధ్వనికి రాళ్లు ఎగసిపడటంతో పాటు, గహాల్లో ఉన్న వస్తువుల సైతం కింద పడిపోతున్నట్లు తెలిపారు. లక్షలు ఖర్చు పెట్టి ఇళ్ల నిర్మాణం చేపడితే ఆ శబ్దాలకు గోడలు నెర్లిస్తున్నాయని వాపోతున్నారు. మైనింగ్‌లో బాంబు బ్లాస్ట్ వల్ల దుర్వాసనకు ఉండలేకపోతున్నామని స్థానికులు చెబుతున్నారు. మైనింగ్ ద్వారా ఆంధ్ర, తెలంగాణాలకు వివిధ రూపాల్లో మెటీరియల్‌ను తరలిస్తుంటారని, 50 టన్నుల లోడుతో మాత్రమే ప్రయాణించాల్సిన టిప్పర్లు 75 టన్నులకు పైగా వేయడంతో తరలించే క్రమంలో ప్రజల మీద పడుతున్నాయని చెబుతున్నారు. మైనింగ్ నిబంధనల ప్రకారం మైనింగ్ నుండి ట్రాన్స్‌పోర్టు వరకు రహదారులకు ఇరువైపులా చెట్లను నాటాల్సి ఉన్నా చేయలేదు. మైనింగ్ ద్వారా జరిగిన లావాదేవీల్లో రెండు శాతం సామాజిక భద్రతకు వినియోగించాల్సి ఉన్నా పట్టించుకోవడంలేదు. ఇంత జరుగుతున్నా మైనింగ్ శాఖ అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

నేడు ప్రజాభిప్రాయ సేకరణ

వినగడప గ్రామ రెవెన్యూ పరిధిలోని శ్రీ లక్ష్మీ స్టోన్ క్రషర్ మైనింగ్‌పై గురువారం ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ చుట్టుపక్కల గ్రామాల్లో మైకు ద్వారా ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా డిఆర్‌ఓ సమక్షంలో జరుగుతున్న ఈ ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు తమ సమస్యలను తెలపాలని ఆయన కోరారు.

టిప్పర్లతో భయపడుతున్నాం

వదినేపల్లి సాయికృష్ణ, గంపలగూడెం

శ్రీ లక్ష్మీ స్టోన్ క్రషర్ నుండి పగలు రాత్రి తేడా లేకుండా 70 టన్నుల లోడుతో వస్తున్న కంకర టిప్పర్ల వల్ల భయభ్రాంతులకు గురవుతున్నాం. అధికారులు పట్టించుకోవడం లేదు. అధిక స్పీడుతో టర్నింగ్ వద్ద పడుతున్న కంకర రాళ్ల వల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. దుమ్ముధూళితో రోగాల బారిన పడుతున్నాం.

పంట పండటం లేదు

ఆవల కనకయ్య, వినగడప

క్రషర్ వల్ల వచ్చే దుమ్ముతో మా పంటలు మునిగిపోతున్నాయి. పచ్చని చెట్లు బూడిద రంగులో మారిపోతున్నాయి. నాకున్న 3.70 ఎకరాలను దున్ని, విత్తి, పెట్టుబడులు పెట్టి పూర్తిగా నష్టపోతున్నాం. యాజమాన్యాన్ని ఎన్నిసార్లు కలిసినా ఫలితం లేదు.

ఇళ్లు నెర్లిస్తున్నాయి

చిమటా ఉషారాణి, వినగడప

కంకర గట్టు వద్ద పెట్టే బాంబుల వల్ల మా ఇళ్లు పగిలిపోతున్నాయి. లక్షలు పెట్టి కష్టపడి కట్టుకుంటే నిలువునా నెర్రలిస్తున్నాయి. ఆ ధ్వనికి ఇళ్లల్లో ఉన్న సామాన్లు సైతం కింద పడుతున్నాయి. ఎవరికి చెప్పినా పట్టించుకోవడంలేదు.

దుర్వాసన భరించలేకపోతున్నాం

కానుబోయిన రాధా రుక్మిణి, వినగడప

మాకు దగ్గరలో ఉన్న శ్రీ లక్ష్మీ స్టోన్ క్రషర్ మైనింగ్‌లో రాత్రి సమయంలో బాంబులు పెడుతుంటారు. నిద్రలో ఉన్న మాకు ఆ ధ్వనికి ఒక్కసారిగా ఉలిక్కిపడి కూర్చోవాల్సి వస్తోంది. బ్లాస్ట్ వల్ల వస్తున్న దుర్వాసన గంటల తరబడి పోవడంలేదు. వాంతులయ్యేలా ఉంటుంది. మా గోడు ఎవరూ ఆలకించడంలేదు.

దుర్గగుడిలో అన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గగుడిలో ప్రతిరోజూ జరుగు నిత్య అన్నదానం పథకానికి బీసరాజుపల్లి తాండా, తిరుమలయ్య పాలెం, ఖమ్మంకు చెందిన యుగంధర్ రూ.1,00,116, హెచ్‌విడిఏ కాలనీ, సరూర్‌నగర్, హైదరాబాద్‌కు చెందిన నీలగిరి ధీరజ్, సాహిత్య రూ.లక్ష బుధవారం ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబుని కలిసి దేవస్థానానికి విరాళంగా అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు ఆలయ అధికారులు అమ్మవారి దర్శనం కల్పించిన అనంతరం అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు బుద్దా రాంబాబు, నంబూరి రవి, బచ్చు మాధవీ కష్ణ పాల్గొన్నారు. దుర్గమ్మను బుధవారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు.

దీవెన ఫౌండేషన్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-వన్‌టౌన్: జక్కంపూడి వైఎస్సార్ కాలనీకు చెందిన నాలుగు సంవత్సరముల పాప నయోమి ప్రమాదవశాత్తు

కాలవలో పడి మృతి చెందింది. తండ్రి లేకపోవటంతో తల్లి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. పాప అంత్యక్రియల నిమిత్తం దీవెన ఫౌండేషన్ వారిని ఆశ్రయించడంతో బుధవారం ఫౌండేషన్ విజయవాడ పోలీస్ వారి తరపున రూ.10 వేలు ఆర్థిక సహాయం కొత్తపేట పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్స్‌పెక్టర్ శేఖర్‌బాబు, గ్రూప్ సభ్యులు హెడ్ కానిస్టేబుల్ సూరిబాబు తల్లికి అందజేశారు.

దేశంలోనే మొదటి పర్పెచ్యువల్ బ్యాంకుగా కెడిసిసి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: దేశంలోనే మొట్టమొదటి పర్పెచ్యువల్ బాండ్స్ జారీ చేసిన బ్యాంకుగా కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ నిలిచిందని కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. నగరంలోని బ్యాంక్ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలో మొత్తం 540 సహకార బ్యాంకులు ఉండగా పర్పెచ్యువల్ బాండ్స్‌ను జారీచేసిన మొట్టమొదటి సహకార బ్యాంకుగా కెడిసిసి నిలిచిందని తెలిపారు. రిజర్వు బ్యాంకు అనుమతితో మొదటిసారి 50 కోట్ల పర్పెచ్యువల్ బాండ్లును లాంఛనంగా కేడీసీసీ బ్యాంకు ప్రాంతీయ కార్యాలయంలో జారీ చేసినట్లు తెలిపారు. ఒక్కో బాండ్ ముఖ విలువ రూ.లక్ష కాగా ఈ బాండ్లకు త్రైమాసిక పద్ధతిలో 8 శాతం వడ్డీ చెల్లిస్తారన్నారు. ఈ బాండ్లకు పది సంవత్సరాల వరకు లాకింగ్ పీరియడ్ ఉంటుందని తెలిపారు. వీటి వల్ల సహకార సంఘాలకు ది సంవత్సరములు పాటు నిరంతరమైన ఆదాయమే కాకుండా వడ్డీ రేటులో ఎటువంటి మార్పు ఉండదన్నారు. బ్యాంకు అన్ని కార్యక్రమాలలో తోడ్పాటుగా ఉండి ముందుకు నడిపిస్తున్న అప్కోబ్ ఎండి డా. ఆర్.శ్రీనాథరెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్కోబ్ జి.ఎం. శ్రీవత్సలామణి, కేడీసీసీ బ్యాంకు సీఈఓ ఎ.శ్యాంమనోహర్, జిఎం బి.చంద్రశేఖర్, జిఎం ఎన్.రంగబాబు, షఫీ పాల్గొన్నారు.

జ్యోతిసురేఖకు కలెక్టర్ అభినందన

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: అర్జున్ అవార్డు గ్రహీత వెన్నం జ్యోతి సురేఖ విలువిద్యలో కనుపరుస్తున్న ప్రతిభ పట్టుదలను నేటి క్రీడాకారులు ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు అన్నారు. షాంఘైలో ఈ నెల 19, 20 తేదీల్లో నిర్వహించిన



ప్రపంచ కప్ స్టేట్ 2 కాంపౌండ్ రౌండ్ మిక్స్ పోటీల్లో బంగారు పతకం సాధించిన విలువిద్య క్రీడాకారిణి వెన్నం జ్యోతి సురేఖను బుధవారం కలెక్టర్ తన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. 11 సంవత్సరాల వయస్సులో విలువిద్య శిక్షణలో ప్రవేశించిన జ్యోతి సురేఖ ఇప్పటివరకు 62 జాతీయ, 45 అంతర్జాతీయ పతకాలను సాధించడం రాష్ట్రానికే గర్వకారణమన్నారు. ఆమె ప్రతిభను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం 2022 డిసెంబర్‌లో ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ కలెక్టర్‌గా నియమించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో జ్యోతి సురేఖ మరిన్ని గొప్ప విజయాలను సాధించి జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి మరింత కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కార్పొరేషన్ చైర్మన్లు పి.గౌతమ్‌రెడ్డి, తోలేటి శ్రీకాంత్, కె.గీతాంజలి దేవి, యం.శివరామకృష్ణ, జి.శ్రీదేవి, టి.జమల పూర్ణమ్మ, జ్యోతి సురేఖ తండ్రి వెన్నం సురేంద్ర, శ్యాప్ సీఈఓ యు.శ్రీనివాసరావు, చీఫ్ కోచ్ అజీజ్ పాల్గొన్నారు.

వైఫల్యమే విజయ సోపానం కావాలి

ఎస్ఇఐఎఫ్ చైర్మన్ శామ్యూల్ రెడ్డి

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: వైఫల్యమే విజయ సోపానం కావాలని, ప్రతీ సమస్యకు ఆత్మహత్యలే శరణ్యం కాదని, యువతకు మానసిక దఢత్వం అవసరం అని స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ చైర్మన్ ఇ.శామ్యూల్ రెడ్డి అన్నారు. స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలోని సంస్థ కార్యాలయంలో అవగాహన సదస్సు బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కుటుంబంలో జరిగిన బాధాకర సంఘటన మరే కుటుంబంలోనూ జరగకూడదనేటువంటి ధఢ సంకల్పముతో ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటుగా మరెన్నో ప్రాంతాలలో యువతను మానసికంగా బలోపేతం చేయడం విలువలతో సన్మార్గంలో జీవించడానికి అనేక కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. ఎమిరేట్స్ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్.సత్యం, మాట్లాడుతూ జీవితాన్ని అర్థాంతరంగా ముగించుతున్న వారిలో నేటి యువతరం అధికంగా ఉండటం చాలా బాధాకరమని అన్నారు. అలాంటి పరిస్థితిని రూపుమాపడానికి స్పందన ఈద ఇంటర్నేషనల్ ఫౌండేషన్

చేస్తున్న కషి అభినందనీయమని ప్రశంసించారు. ప్రిన్సిపల్ ఎ.బాలారెడ్డి మాట్లాడుతూ జీవితం పట్ల ఆశవాద దక్పథం అలవరుచుకోవాలని ప్రస్తుతం సమాజంలోని యువతలో నిరాశ నిస్పహలు ఎక్కువగా కనిపిస్తున్నాయని వాటి భారీ నుంచి యువత బయటకు తీసుకురావడానికి ఎస్ఇఐఎఫ్ వంటి సంస్థలు ముందుకు రావడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. ఇఎఫ్‌సిఎ ప్రతినిధి కిరణ్ మాట్లాడుతూ కన్న కూతురు దూరమైన అలాంటి బాధను మరే కుటుంబము పడకూడదని నిస్వార్థంగా శామ్యూల్ రెడ్డి చేస్తున్న సేవలు ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని అభినందించారు.

స్వచ్ఛ ఎన్‌టిఆర్ జిల్లాగా తీర్చిదిద్దాలి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: స్వచ్ఛ ఎన్‌టిఆర్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు అన్నారు. శ్రీకారం చుట్టారు. ఇప్పటికే అన్ని శాఖల్లో తన పర్యటనలు, సమీక్షల ద్వారా సమూల మార్పులు చేయడంతో పాటు జిల్లాను అభివద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నజిల్లా కలెక్టర్ జిల్లాను స్వచ్ఛ ఎన్టీఆర్ జిల్లాగా తయారు చేసేందుకు స్వయంగా రంగంలోకి దిగారు. అధికారులకు ఎవ్వరికీ సమాచారం ఇవ్వకుండా రోజుకు ఒక్కో ప్రాంతంలో అకస్మాత్తుగా పర్యటన చేస్తున్న కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు తనకు ఎక్కడైనా చెత్త డంపింగ్లు కనిపిస్తే వాటిని పూర్తిస్థాయిలో పరిశీలించి దానికి సంబంధించిన ఫోటోలు తీసి ఆయా ప్రాంతంలోని అధికారులకు పంపిస్తున్నారు. అక్కడున్న పారిశుధ్య పరిస్థితులను బట్టి సిబ్బందికి షోకాజ్ నోటీసులను జారీ చేస్తున్నారు. ప్రదేశంలో ఉన్న చెత్త పరిస్థితిని బట్టి అది ఎన్ని రోజుల నుండి అక్కడ ఉందో గ్రహించి, అక్కడ ఎందుకు అన్ని రోజులు ఉందో అని అధికారులకు వివరణ అడుగుతున్నారు. గడిచిన 20 రోజుల నుండి కలెక్టర్ ఇదే పని మీద ఉదయాన్నే జిల్లా పర్యటన చేస్తున్నారు. ప్రతిరోజు రెండు నుండి మూడు గంటల పాటు పలు ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య మెరుగుపరిచే బహత్తర కార్యక్రమాన్ని చేపట్టారు. ఇప్పటికే జిల్లాలోని కంచికచర్ల, ఇబ్రహీంపట్నం, గొల్లపూడి తో పాటు, విజయవాడ రూరల్ మండలాల్లో పర్యటించి అక్కడ పారిశుద్ధ్యన్ని గణనీయంగా మార్పు చేయగలిగారు. కలెక్టర్ విస్తత పర్యటనతో అలర్ట్ అవుతున్న అధికారులు సిబ్బంది కూడా ఎక్కడెక్కడ ఉంటున్న చెత్తను డంపింగ్ యార్డులకు తరలించే పనిని వేగవంతం చేశారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.